కరీంనగర్ వార్త

శనివారం 17, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## అనిమియాను తగ్గించేలా చర్యలు తీసుకోవాలి



2లో...

# సింగరేణి ప్రైవేటీకరణపై బిఆర్ఎస్

# ఫోకస్



- పార్లమెంట్‌లో నిలదీస్తున్న కాంగ్రెస్ పార్టీ
- బొగ్గు గనుల వేలం నిలిపివేయాలన్న డిమాండ్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ బొగ్గు గనుల ప్రైవేటీకరణ, ఓపెన్ మార్కెటింగ్ చేసి బహిరంగంగా వేలం పాటలు పెట్టడాన్ని కోల్‌బెల్ట్ ఏరియా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ సర్కారు కార్మిక వ్యతిరేక విధానాలు చేపట్టి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తుందని జాతీయ స్థాయి రాజకీయ పార్టీలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నూతనంగా జాతీయ రాజకీయ పార్టీగా ఆవిర్భవించిన బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న భాజాపా పార్టీ విధానాలను ఎండగట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2లో...



## పెండింగ్ కేసుల పరిష్కారం

# వేగవంతం చేయాలి



- తప్పించుకొని తిరుగుతున్న నేరస్తులపై నాన్-బెయిల్స్ వారెంట్లను అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలి
- పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి

జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గ్రేవ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ కేసులలో విచారణ వేగవంతం చేయాలని, ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జగిత్యాల జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలతో పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ కేస్‌లపై పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

2లో...



## బంగారు రాష్ట్రం ప్రమాదంవైపు ప్రయాణిస్తుంది

- అవినీతిని అంతం తీన్మార్ మల్లన్న లక్ష్యం
- ఐదువందల కేసులు పెట్టిన వెనక్కు తగ్గం
- సింగరేణి కార్మికులు మహానుభావులు
- రీకాల్ హక్కు సాధించడమే లక్ష్యం : తీన్మార్ మల్లన్న



2 లో..

## కేసీఆర్ మెప్పుకోసమే బిజెపిపై అర్థరహిత విమర్శలు

- బిఆర్ఎస్ నాయకులు బానిసలా తయారయ్యారు
- బిజెపి బహిరంగ సభ సక్సెస్ చూసి ఓర్వలేకే దుష్ప్రచారం
- బోయినపల్లి ప్రవీణ్ రావు

16 లో..



## మండలాల్లో నిర్ధేశించిన లక్ష్యాల మేరకు

# పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రతి రోజూ పర్యవేక్షిస్తూ మండలాల్లో నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఎంపిడిఓలను, జిల్లా అధికారులను ఆదేశించారు.



2 లో..

# సింగరేణి ప్రైవేటీకరణపై బిఆర్ఎస్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి...

ఇందుకోసం బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడానికి చేస్తున్న నరేంద్ర మోడీ విధానాలను ఫోకస్ చేయడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే కోల్ ఇండియా ఆధీనంలోని వివిధ బొగ్గు గనులను ప్రైవేటీకరణ కోసం బొగ్గు గనులను బహిరంగంగా వేలం ద్వారా ప్రైవేటీకరణ చేసే ప్రక్రియను కాంగ్రెస్ పార్టీతోపాటు కమ్యూనిస్ట్ పార్టీలు కూడా వ్యతిరేకిస్తున్నా యి. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రైవేటీకరణలో భాగంగా సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు గనులను నాలుగు బొగ్గు బ్లాక్‌లను వేలం పాటలో కలిపి ప్రకటించారు. అందులో కోయ గూడెం, శ్రావణపల్లి బ్లాక్ 3, సత్తుపల్లి, కల్యాణఖని 6 తదితర ముఖ్యమైన బొగ్గు గనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడానికి బహిరంగ వేలానికి సిద్ధం చేశారు. ఈ బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణ యించడాన్ని సింగరేణి అధికారులు సైతం తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ ఆధీనంలో ఉన్న ఈబొగ్గు బ్లాక్‌లలో భారీగా నిల్వలు ఉన్నాయి. దాదాపు నాలుగు బొగ్గు బ్లాక్‌లలో 300 మిలియిన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు సింగరేణి సంస్థ అన్వేషణ సంస్థల ద్వారా కనుగొన్నారు. ఇందుకోసం సింగరేణి సంస్థ కోట్లాది రూపాయలు కూడా వెచ్చించినట్లు తెలిపింది. సింగరేణి సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉమ్మడి సంస్థగా కొనసాగుతుంది. వాటితోపాటు సింగరేణి సంస్థలో కేంద్ర ప్రభుత్వానికి 49శాతం, రాష్ట్ర ప్రభుత్వానికి 51శాతం వాటాలు కలిగి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి వాటా అధికంగా ఉండటంతో సింగరేణి సంస్థ నిర్వహణ బాధ్యతలు నిర్వహించారు. దరిమిలా రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం హక్కులు కలిగి ఉంటాయి. సింగరేణి ఆధ్వర్యంలో కొనసాగుతున్న బొగ్గు గనులలో బొగ్గు నిల్వలు అత్యధికంగా ఉన్న నాలుగు బొగ్గు బ్లాక్‌లను సింగరేణి యాజమాన్యం వారికి సమాచారం లేకుండా బహిరంగంగా వేలం ద్వారా ప్రైవేట్ కోల్ సంస్థలకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని బిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ లాంటి సింగరేణి గుర్తింపు పొందిన యూనియన్ కూడా సింగరేణి వ్యాప్తంగా అనేక



సార్లు ఆందోళనలు, టోకెన్ సమ్మెలు నిర్వహించింది. అయితే ఇప్పుడున్న భాజాపా వర్సెస్ బిఆర్ఎస్‌ల మధ్య నెలకొన్న రాజకీయ పరిస్థితులు మరింత కోల్ వార్ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి సింగరేణి కాలరీస్ సంస్థ బొగ్గు గనులు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు విరమించుకొని కోయగూడెం, సత్తుపల్లి, శ్రావణపల్లి, కల్యాణ్ ఖని తదితర బొగ్గు బ్లాక్‌లను బేషరతుగా సింగరేణి సంస్థకే అప్పగించాలని కార్మిక సంఘాలు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. కార్మిక సంఘాలతోపాటు ఇతర రాజీకయ పార్టీల నాయకులు సైతం బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాలు మానుకొని సింగరేణి సంస్థకు అప్పగించాలని చేస్తున్న ప్రధాన డిమాండ్‌ను బిఆర్ఎస్ ఫోకస్ చేయడానికి అన్ని విధాల ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు.

# బంగారు రాష్ట్రం ప్రమాదంవైపు ప్రయాణిస్తుంది

మొదటి పేజీ తరువాయి...

**రామగిరి, డిసెంబర్16, ప్రభాతవార్త:** బంగారు తెలంగాణ రాష్ట్రం అప్పుల ఓబిలో కురుకుపోతుందని, బంగారు రాష్ట్రం ప్రమాదంవైపు ప్రయణిస్తుందని, రాష్ట్రంలో ప్రతి ఒక్కరి తల తకట్టకు గుర్రైతుందని తెలంగాణ ప్రజలను అప్రమత్నం చేయడంలో భాగంగా ప్రజల పక్షాణ పోరాడుతున్నానని శుక్రవారం తీన్మార్ మల్లన్న అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని అంతం చేయడం కొరకు తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్‌కుమార్) చేపట్టిన పాదయాత్ర (వాహన యాత్ర) శుక్రవారం మంథని మీదుగా రామగిరి మండలంకు రాత్రి చేరుకుంది. ఈ క్రమంలో సెంటీనరీకాలనీ తెలంగాణ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించిన ఆయన మాట్లాడారు. క్రమంలో ఒకొక్క ఇంట్లో ఒకరికే ఫించన్ అని నిబంధన ఏందని, ఒకొక్క ఇంట్లో ఒకరే మంత్రే ఉండాలని ప్రశ్నించానని అన్నారు., అదే విధంగా ప్రజల జరుగుతున్న అన్యాయాలపై, వారికి హక్కులపై ప్రశ్నించినందంకే నాపై 51కేసుల పెట్టించిన ఘణత మన బంగారు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకే దక్కిందని తీన్మార్ మల్లన్న ఆరోపించారు. మారో ఐదువందల కేసులు పెట్టిన ప్రజల హక్కుల కొరకు పోరాటం వెనక్కకు వెళ్లదని తేల్చిచేప్పారు. బంగారు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న వివిధ అన్యాయాలను వివరించారు. అదే విధంగా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమూయ్యారని మండిపడ్డారు. సింగరేణిలో కార్మికులను దేశసైనికుల వలే ప్రాణాలకు తేగించి పని చేస్తుంటే వారి జీతాల్లో ఐటి పేరుతో దోచుకుంటున్నారని అన్నారు. అంతే కాకుండా కేసీఆరే సింగరేణి కార్మికులను చేరదీస్తున్నామని చెప్పుకోవడంపై విడ్డరంగా ఉన్నదని మండిపడ్డారు. అదే విధంగా ఆరు నెలలకొక్కసారి రైతుబంధు ఇచ్చే తెలంగాణ ముఖ్యమంత్రి రైతుబంధావుడు అని ఏ విధంగా ఎమ్మెల్యే, నాయకులు అభివర్ణిస్తున్నారో, నెలల సింగరేణిలో కార్మికులు జీతాల్లో ఐటి పేరుతో రూ.15వేలపై పన్ను కడుతున్న సింగరేణి కార్మికులు ఏమైతారని వీరు మాహానుభావులు కావాలన్నారు. అదే విధంగా 2019లోనే కాళ్వేశరం



ప్రాజేక్టు అత్యంత ప్రమాదకరమైన ప్రాజేక్టుని, ఇది వైట్ ఎలిఫెట్ అని ఇది మనల్ని బతికించదు, దీన్నే మనం బతికించాలని ఆ రోజే మేడిగడ్డపై చేప్పడం జరిగిందన్నారు. అదే విధంగా ధరణి పోర్టల్ ప్రజల కొంపలను ముంచుద్దని, ఊరుకో నూరు పంచాయితీలను తెచ్చిపెడుద్దని ధరణి పోర్టల్ ప్రారంభం కాకముందే చేప్పానని అన్నారు. అదే విధంగా 3లక్షల ఎకరాలపై భూములను కేసీఆర్ గుంజుకుంటారని ప్రజలారా నేను చేప్పిందే ఇప్పుడు జరుగుతుందన్నారు. ప్రతిది నేను చేప్పందే జరిగిందన్నారు. రైతు బంధు పథకం రాబోయ్యే రోజుల్లో కనమరుగైందని, అదే విధంగా దళిత బంధు ఉండదని, కేవలం ఓట్ల వచ్చినప్పుడు అప్పట్టికప్పుడు తక్షణ లబ్ధికొరకేనని ఆరోపించారు. యుగాంతం ముగిసే వరకు దళిత బంధు పథకం పూర్తిస్థాయిలో అమలు కాదని జోస్యం చేప్పారు. ఇవన్నీ ఎన్నికల డ్రామాలు మాత్రమేనని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న ఇచ్చిన హామీల అమలుకు నోచుకోవడం లేదని దీనిపై ఎకైక మార్గామే రీకాల్ హక్కు అని ఇది ప్రజలకు కల్పించడమే లక్ష్యంగా నేను నాతో పాటు తీన్మార్ మల్లన్న టీం సభ్యులందరూ పోరాటం చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా వచ్చే సింగరేణి కార్మిక ఎన్నికల వరకు సింగరేని ఎన్నికల్లో రీకాల్



హక్కును సాధించంకు కృషి చేస్తామని కార్మికుల, ప్రజల పక్షాణ ఉంటామని హామీ ఇచ్చారు. అంతకముందు మాట్లాడిన తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర సభ్యులు దాసరి భూమయ్య రాష్ట్రంలో ప్రజలకు జరుగుతున్న తీరును వివరించారు. అదే విధంగా 7200అంటేనే రాష్ట్రంలో భారీ స్థాయిలో అవినీతికి పాల్పడిన చిట్టాని, వారి పతం పట్టడమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న పని చేస్తున్నారని అన్నారు. అదే విధంగా సింగరేణిలో అడుగు పెట్టకుండా, వారు అడుగు పెడితే సింగరేణిలో డిజిల్ తదితర అక్రమాలు బయటకు వస్తాయని అన్నారు. అదే విధంగా మల్లన్నను వానివ్వకుండా గురువారం జీఓను విడుదల చేసిన సింగరేణి సీఎండి అవినీతి చిట్టా త్వరలో విప్పతామని అన్నారు. తీన్మార్ మల్లన్న వేంట టీం రాష్ట్ర సభ్యులు దాసరి భూమయ్య, జిల్లా నాయకులు స్వామి, తదితరులున్నారు.

# మండలాల్లో నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జిల్లాలోని ఎంపిడిఓలు, సంబంధిత శాఖ జిల్లా అధికారులతో గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనులు, క్రీడా ప్రాంగణాలు, నర్స రీలలో మొక్కల పెంపకం, గ్రామీణ ఉపాధి హామీ పనులు, దళిత బంధు, మన ఊరు మన బడి పనులను మండలాల వారీగా సమీక్షించారు. మండలంలో జరుగుతున్న పనులను ప్రతి రోజూ పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేఆలని, ప్రతి హ్యాబిటేషన్‌లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని సూచించారు. నర్స రీలలో అవసరం మేరకు మొక్కల పెరుగుదలకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామీణ ఉపాధి హామీ పనులలో లేబర్ కాంపోనెంట్ పెంచాలని తెలిపారు. దళిత బంధు లబ్ధిదారులు అందరూ యూనిట్ ప్రారంభించే విధంగా చూడాలని, మండలంలో జరుగుతున్న మన ఊరు, మన బడి పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇన్‌ఛార్జి డిఆర్‌డిఓ, ఆర్డీఓ వెంకట మాధవ రావు, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మధుసూదన శర్మ, జిల్లాలోని ఎంపిడిఓలు తదితరులున్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జీషీట్ దాఖలు చేయాలని,పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి,కేసులు చేదించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న సిసి నెంబర్ల గురించి తరచుగా మెజిస్ట్రేట్ లను, కోర్టు అధికారులను కలిసి,ప్రతిరోజు మానిటర్ చేసి,సిసి నెంబర్‌లు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ,ఎస్టీ కేస్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని,పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం నిఘా,పర్యవేక్షణ ఉంచాలని,ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రాసిక్యూషన్‌లో భాగంగా కోర్టు వారు జారీచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకొని తిరుగుతున్న నేరస్తులపై అమలు పరచడానికి అధికారులు,సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు.నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం వుంటుందన్నారు.తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన 17 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలుపరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.సిసిటిఎన్ఎస్‌లో నూతనంగా లాంచ్ చేసిన 2.0 అత్యాధునిక టెక్నాలజీతో తయారు చేయడం జరిగిందన్నారు.కేసుకు సంబంధించిన వివరాలు ఏ రోజుకు ఆరోజు సిసిటిఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. వర్టికల్ వారిగా విధులు నిర్వహించేక అధికారులు సిబ్బంది వారుచేసే విధులు సిసిటిఎన్ఎస్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు.ఈ యొక్క సమావేశంలో డిఎస్పీ ప్రకాష్,సిబి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సిఐలు కిషోర్, కృష్ణకుమార్, రమణమూర్తి, లక్ష్మినారాయణ, కోటేశ్వర్, డిసిఆర్బి, ఐటీకోర్,సిసిఎస్ ఇన్స్పెక్టర్‌లు మల్లయ్య, సరిలాల్, నాగేశ్వరరావు, డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనిమియాను తగ్గించేలా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

మొదటి పేజీ తరువాయి...

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** అనిమియా(రక్తహీనత)తో బాధపడే వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా సరైన వైద్య సహాయాన్ని, అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. రక్తహీనత, గర్భిణీల నమోదు, సాధారణ ప్రసవాలు,సబ్ సెంటర్ల భవన నిర్మాణాల ప్రగతి,డెంగ్యూ టీబి, శిశు సంక్షేమ శాఖ అధికారులు,వైద్యాధికారులతో శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తహీనత పరీక్షలు నిర్వహించి తీవ్ర,మధ్యమ రక్తహీనత ఉన్నవారిని గుర్తించి వారికీ ప్రభుత్వ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించి,సాధారణ స్థాయికి తీసుకురావాలని సూచించారు.సబ్ సెంటర్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. "వాష్" కార్యక్రమం క్రింద యూనిసెఫ్ వారు సబ్ సెంటర్లు అంగన్ వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల మరమ్మత్తులకు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు.ఈ నిధులను ఉపయోగించి మరుగుదొడ్లు మరమ్మత్తు పనులు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో టిబి కొత్త కేసులు నమోదు తక్కువగా ఉందని,ప్రతి పిహెచ్‌సి సబ్ సెంటర్‌లో ఒక క్యాంపు నిర్వహించి వ్యాధి లక్షణాలు ఉన్న వారికి,కఫం పరీక్షలను నిర్వహించాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్,ట్రైని కలెక్టర్ లెనిన్ వాట్సల్ టోప్పో,జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రత్నమాల, వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి నిర్మాణం కోసం మా భూములు ఇవ్వం

**- విలేకరుల సమావేశంలో స్పష్టం చేసిన ముత్తారం మండల రైతులు**

ముత్తారం, ప్రభాతవార్త.

గీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి నిర్మాణం కోసం మా భూములు ఇవ్వమని ముత్తారం మండల రైతులు కరాకండిగా తేగెసి చెప్పారు. శుక్రవారం ముత్తారం ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలంలోని ముత్తారం, అడవీ శ్రీరాంపూర్ గ్రామాల రైతులు మాట్లాడారు. తమకు జీవన ఆధారమైన వ్యవసాయ భూములను పాలక ప్రభుత్వాలు లాక్కొని మార్కెట్ విలువ కంటే తక్కువ ఇవ్వడం



సరికాదని మండిపడ్డారు. ఈ వ్యవసాయ భూముల ద్వారా తాము ప్రతి సంవత్సరం మూడు పంటలు పండిస్తున్నామని, బంగారం పండే ఈ భూములను ఇచ్చే విలువకంటే తక్కువ ధరతో లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఆరు నెలల క్రితం రోడ్డు నిర్మాణంలో భాగంగా మండల కేంద్రానికి చెందిన రైతు సముద్రాల సమ్మయ్య తన భూమి పోతుందని ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేస్తూ తమ భూములను తక్కువ ధర చెల్లించి లాక్కుంటే తాము కూడా ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో రైతులు తాటిపాముల శంకర్, నూనెటి క్రిష్ణ, సముద్రాల రాయమల్లు, వాజిద్ పాషా, కల్యాణపు రాయమల్లు, అమ్ము లక్ష్మణ్, యుగేంధర్ రెడ్డి, అనుమ చంద్రయ్య, సముద్రాల మల్లయ్య, చందు, రాజయ్య, శ్రీకాంత్, మిట్ట శ్రీనివాస్, రాజ్‌కుమార్, రాజు తదితరులున్నారు

## ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులు చేపట్టాలి

రామగిరి, డిసెంబర్16, ప్రభాతవార్త



గ్రామల్లో జరిగే అభివృద్ధి పనులను ప్రత్యేక శ్రద్ధతో వేగంగా జరిపించాలని మండల ప్రత్యేకాధికారి సాయినాథ్ శుక్రవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే మండలంలోని పన్నూరు గ్రామంలో జరుగుతున్న నూతన పంచాయితీ కార్యలయంను, అదే విధంగా పల్లెప్రకృతి వనంను, తదితర అభివృద్ధి పనులను ఆయన సర్పంచ్ అల్లం పద్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారించే విధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకుంటూ తమ గ్రామాలను గ్రామంలోని సర్పంచులు గ్రామా ప్రజల,ప్రజాప్రతినిధుల సహాకారంతో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆయన వేంట ఎంపిఓ కాటం భాస్కర్, కార్యదర్శి పూరేళ్ళ ఆకాశ్, కారోబర్ పెరుమాండ్ల అభి, కుంట కుమార్, సారయ్య, శంకర్, రాజయ్య, తదితరులున్నారు.

**పంచాయితీ సిబ్బందికి టిఫిన్ బాక్సుల అందజేత**

మండలంలోని పన్నూరు గ్రామా పంచాయితీ సిబ్బందికి నూతన టిఫిన్ బాక్సులను శుక్రవారం జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు అందించారు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం పన్నూరు గ్రామంకు చెందిన ఇజ్జగిరి రాజు-స్రంవతిల కుమార్తె శ్రేష్ఠ పుట్టిన రోజు సందర్భంగా పన్నూరు గ్రామా పంచాయితీ సిబ్బందికి నూతన టిఫిన్ బాక్సుల అందజేశారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు పండ్లను అందజేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పనుల్లో దొంగతనం

**- రూ.95 వేల వరకు సామాగ్రి చోరీ**

**-ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామం వద్ద జరుగుతున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ 9వ ప్యాకేజీ పనుల్లో విలువైనా సామాగ్రిని దొంగలించిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా అండర్ టన్నెల్‌లో ఉపయోగించే ఇనుప చానల్స్,పోల్స్ విలువ రూ.95 వేల వరకు ఉన్న వీటిని దొంగలించారని ఎంఆర్‌కేఆర్ సూపర్‌వైజర్ రేనుకర్జున్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామన్నారు. మల్కపేట గ్రామానికి చెందిన దండుగుల రాజు,ఉత్తెం రాజేశం, మొగిలి మహేష్‌లు ఈ దొంగతానికి పాల్పడినట్లు గుర్తించి, వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రమాకాంత్ పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**- ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాస్**

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ముత్తారం ట్రాన్స్‌కో ఎఇ ఇ.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ముత్తారం, అడవీ శ్రీరాంపూర్ విద్యుత్ ఉప కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అవిర్భావ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జీ జీయం

రామగిరి, డిసెంబర్16, ప్రభాతవార్త



23న సింగరేణి సంస్థ అవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో చేస్తున్న వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను ఆర్జీ3 ఇంచార్జీ జీయం నాలజలా రాధాకృష్ణ శుక్రవారం పరిశీలించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఆధ్వర్యంలో సెంటీనరీకాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడంకు జీయంల ఆదేశాలతో సంబంధిత అధికారులు చేస్తున్న వివిధ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈసందర్బంగా ఆయనమాట్లాడుతూ వేడుకలను చూసే కార్మికులు, కార్మికుల కుటుంబాల సభ్యులు, ప్రభావిత గ్రామాల ప్రజలు అబ్బురపడేలా వేడుకలను క్రీడా ప్రాంగణంను సిద్ధం చేయాలన్నారు. అందుకు మిగిలి ఉన్న ఏర్పాట్లను తర్వగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట ఆరీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా సర్వే అధికారి జైనులావుద్దిన్, ఫారెస్టు డిజీయం బానోతు కర్ణనాయక్, సివిల్ ఎస్ఈ పద్మరాజు, ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, ఓసిపి1 సంక్షేమ అధికారి సునిల్, డివైసిఎం కావూరి మారుతి, తదితరులున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

కొడిమ్యాల ప్రభాత వార్త:



జగిత్యాల ఎస్‌పి సింధు శర్మ ఆదేశాల మేరకు కొడిమ్యాల మండలం ఎస్ఐ వెంకట్రావు ఆధ్వర్యంలో పట్టణంలోని గ్రామ పంచాయతి వద్ద పోలీస్ కళాబృందం చేత రోడ్డు ప్రమాదాల పైన 100 డైల్స్, ఫేక్ న్యూస్ సైబర్ నేరాల పైన వీడియోల ద్వారా మరియు తమ పాటల ద్వారా చైతన్యపరచినారు కార్యక్రమంలో భాగంగా ప్రజలు, పోలీస్ సిబ్బంది మరియు పోలీస్ కళాబృందం సభ్యులు కమల్, గడ్డం రమేష్, కాంతయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన బండారు బీరయ్య(40) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందుల వలన మంగళవారం రోజున జీవితంపై విరక్తి చెంది ఇంటి పరిసరాల ప్రాంతంలో పురుగులమందు త్రాగగా కుటుంబ సభ్యులు గమనించి కరీంనగర్ ఆసుపత్రి తరళించగా చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజమున చికిత్స పొందుతూ మృతి చెదింనట్లు ఎస్ఐ కొక్కుల శ్వేత తెలిపారు. కుటుంబ సభ్యుల పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ కేర్ ఆధ్వర్యంలో 35మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

మంథని - ప్రభాతవార్త




మంథని లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ ఆధ్వర యంలో 35మందికి ఉచిత కంటి శుక్ల శస్త్రచికిత్సకోసం శుక్రవారం రేకుర్తికి తరలించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ విజన్‌కేర్ వ్యవస్థాపక అధ్యక్షుడు పూదరి దత్తాగౌడ్ మాట్లాడుతూ మంథని మండలంలోని పలు గ్రామాల్లోని పేదవారికి ఉచితంగా కంటిశుక్లాల శస్త్ర చికిత్స చేయించటానికి తమ వంతుగా 35మందిని ఎంపిక చేసి రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. అంధత్వ నిర్మూలనే ధ్యేయంగా తాము ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. కంటి శుక్లాల శస్త్రచికిత్స చేయించుకుంటున్నవారికి ఉచిత రవాణా, భోజన వసతులను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఉచితంగా కంటి శుక్లాల శస్త్ర చేస్తున్న లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320జి చార్టర్గ గవర్నర్ రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ చేర్మన్ లయన్ చిదుర సురేశ్ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్‌కేర్ నిర్వాహకులు లయన్ గౌస్ హుస్సేన్, శంషీర్, కోశాధికారి లయన్ భూతగడ్డ చందు తదితరులు పాల్గొన్నారు.

## 22మంది అభ్యర్థులు ఎంపికవ్వడం ఆనందనీయం

రామగిరి, డిసెంబర్16, ప్రభాతవార్త

తెలంగాణ పోలీస్ ఉద్యోగాల నియమాకాల్లో భాగంగా జరిగిన ఫిజికల్ (టెస్టు) పరీక్షల్లో 22మంది అభ్యర్థులు ఎంపికవ్వడం ఆనందనీయమని ఏపిఎ జీయం ఎన్‌వికె శ్రీనివాస్, ఆర్జీ3 ఇంచార్జీ జీయం నాలజలా రాధాకృష్ణలు శుక్రవారం పేర్కొన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సెంటీనరీకాలనీలోని రాణిరుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా ఫిజికల్ (టెస్టు) పరీక్షలకు శిక్షణను ఇవ్వడం జరిగింది. సేవాసమితి ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ పొందిన వారిలో మహిళలు 22మంది అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాలల్లో భాగంగా నిర్వహించిన ఫిజికల్ (టెస్టు) పరీక్షల్లో ఉత్తీర్ణులై రాతపరీక్షకు అర్హతను సాధించడం ఆనందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. అదే విధంగా రాత పరీక్షకు కూడా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో ఇచ్చే ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలను అభ్యర్థులు సాధించాలని ప్రకటనలో జీయంలు ఆంకాక్షించారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డి పోటీలకు మోడల్ స్కూలు విద్యార్థులు

పెగడపల్లి - ప్రభాతవార్త :



రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డి పోటీలకు మోడల్ స్కూలు విద్యార్థులు కొప్పుల అజేయ్, మంద అభిరామ్ ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు కళ్యాణ్ తెలిపారు. డిసెంబరు 11 న కబడ్డి అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన ఎంపికలో విద్యార్థులు ప్రతిభ కనభరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈనెల 16 నుండి 19 వ తేది వరకు మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి రవి, ఉపాధ్యాయులు అభినంధించారు.

# కౌలు రైతులకు రైతుబీమా వర్తింపజేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు అట్ల కనుకయ్య అప్పుల బాదతో పురుగులమందు తాగి చికిత్స పొందుతూ మరణించిన మృతుని కుటుంబాన్ని చొప్పదండి కాంగ్రెస్ పార్టీనియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్నిఅందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు ఎక్కువ అయ్యాయని వారికి భరోసా ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం చెపట్టడం లేదని అన్నారు. వెంటనే కౌలు రైతులకు గుర్తింపు కార్డులతో పాటు రైతు బీమా



వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఇద్దరు చిన్న అమ్మాయిలున్న వారి కుటుంబాన్ని అన్ని రకాలుగాఅండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే మానవతా దృక్పథంతో ఆలోచిన చేసి ఈ కటుంబానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గాజాంగి రాములు, వన్నారం ఎంపిటిసి జవ్వాజి హరీష్, నాయకులు చీకటి లక్ష్మికాత్ గౌడ్, బండారి ఆంజనేయులు, వేల్పుల వెంకటేష్, పచ్చునూరి అంజయ్య, ఆకుల అజయ్, సందవేణి మల్లయ్య, బొనకుర్తి సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కాలభైరవ స్వామి జన్మదినోత్సవం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామ గుట్ట హనుమాన్ దేవాలయం వద్ద గల శ్రీ మహా కాలభైరవ స్వామి జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి జలాభిషేకం,పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు,భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శునకాలను పడుతున్న నెల్లూరు టీం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**



మున్సిపల్ పట్టణంలో గత రెండు నెలలనుంబి శునకాలు పలు కాలనీలలోని పలువురిని కరవడంతో ఎంతో మందికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణానికి చెందిన పలువురు స్థానిక మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం అందించగా కమీషనర్ నరసింహ ప్రత్యేక చర్యలు తీసుకొని శునకాలను పట్టే టీం నెల్లూరుకు చెందని వారిని మాట్లాడగా శుక్రవారం నుండి ఉదయం నెల్లూరు బృందం కుక్కలను పట్టే పనిలో నిమగ్నమయ్యారు. శునకాలకు తక్కువ మోతాదులో మత్తు ఇంజక్షన్ చేసి కుక్కలను పడుతున్నారు. కాసేపటికి కుక్కలు యథా స్థితికి చేరుకుంటున్నాయి. వారం రోజులు శునకాలను పట్టిన తర్వాత కోతులను పట్టుకుంటారని కమీషనర్ నరసింహ తెలిపారు. ఒక్కో శునకాన్ని పట్టినందుకు 950రూపాయలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహణ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అందిస్తున్న ఇన్సూరెన్స్ పాలసీలపై సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కారం గౌడ్ అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా జీవన్ జ్యోతి భీమా యోజన,సురక్ష భీమా యోజన, సంవత్సరంకు 20 రూపాయాలు చెల్లిస్తే 2లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు.ప్రతి ఒక్కరు ఈ పథకాలను వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్,ఎంపీటీసీ ప్రియాంక,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని కల్లూర్ గ్రామంలో కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అంచన 57 లక్షల విలువగల డ్రైనేజ్ నిర్మాణ పనులకు శుక్రవారం శంఖస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కల్లూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,జిల్లా రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్,.జిల్లా సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్,జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య,ఉప సర్పంచ్ సంకే రాకేష్,ఎంపీటీసీ చెట్పేని లతరమేష్,వార్డు సభ్యులు,అయా గ్రామాల సర్పంచులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాచారం ఇచ్చి వేలం వేయాలి

**చొప్పదండి ప్రభాతవార్త:**

మున్సిపాలిటి పరిధిలోని రోడ్డు పక్కన ఉన్న చెట్లను కొట్టివేయడానికి సమాచారం ఇచ్చి వేలం నిర్వహించాలని పలువురు సామిల్ యజమానులు కర్ర వ్యాపారస్తులు కోరారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు వినతి పత్రం అందజేశారు. సమాచారం ఇవ్వకుండా వేలం నిర్వహిస్తున్నారని తమకు సమాచారం ఇచ్చి వేలం నిర్వహించాలని వ్యాపారుస్తులు వడ్లూరి లచ్చయ్య, వడ్లకొండ శ్రీనివాస్, గొలిపెల్లి రమేష్, పలువురు కోరారు.

## కరాటే ప్రథమస్థానంలో విద్యార్థిని

**సుల్తానాబాద్, ప్రభాతవార్త :**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కప్ ఫస్ట్ నేషనల్ లెవెల్ ఓపెన్ టు ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్-2022హైదరాబాద్‌లో నిర్వహించిన కరాటే



పోటీలో కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం భూపతిపూర్‌లో సీఈసీ రెండవ సంవత్సరం చదువుతున్న చాతల సౌమ్య ప్రథమ స్థానంలో నిలిచి బ్రౌన్ బెల్ట్ సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనే అర్హత సాధించింది. ఇంతటి అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థిని సౌమ్యను కళాశాల స్పెషన్ ఆఫీసర్ స్వప్న అధ్యాపక బృందం విద్యార్థినిని అభినందించారు.

## హాజిపుర యూత్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కోరుట్ల, ప్రభాతవార్త**



పట్టణంలోని హాజిపుర యూత్ నూతన కార్య వర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. కమిటీ గౌరవాధ్యక్షులుగా మిర్జా ముక్రం బిగ్, ఎంబి.నాజ్జు, యూత్ అధ్యక్షునిగా అబ్దుల్ వాసిద్, ఉపాధ్యక్షులుగా ఎండి.అజహర్, మిర్జా అర్షద్ బైగ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఎ.హమీద్, జాయింట్ సెక్రటరీ నయీంఖాన్, ఎండి.సోహైల్, క్యాషియర్ ఎండి.ఇషాక్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వాసిద్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్‌కు సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త**



రాజన్న సిరిసిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ కోరుట్లకు రాగా, ఆయనను టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు మర్యాద పూర్వకంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండలాధ్యక్షుడు కొంతం రాజం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సత్యంరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పసుల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెస్పెక్టెడ్ ఫ్రీడమ్ ఫైటర్స్ కార్యక్రమం

**కోరుట్ల, ప్రభాతవార్త**




పట్టణంలోని కళాశాల విద్యార్థులయిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులచే స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా రెస్పెక్టెడ్ ఫ్రీడమ్ ఫైటర్స్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు గాంధీ విగ్రహాన్ని శుభ్రపరిచి పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, మెప్మా సీఓ శివకుమార్, కళాశాల ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఉషన్నపల్లి గ్రామంలో పెల్లి సంపత్ రెడ్డి ప్రమాదవశాత్తు శుక్రవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు.వివరాలు ఇలా ఉన్నాయి.తన విద్యుత్ మోటార్ పనిచేయకపోవడంతో సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. మృతుడు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజావర్ధన్ తెలిపారు.

## ప్రైవేట్ వాహనాల తనిఖీ

**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్త నిర్వాహణలో ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే ప్రైవేట్ వాహనాలను స్థానిక వేములవాడ రూట్‌లలో తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు లేని, పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకువెళ్తున్న వాహనాలకు జరిమానాలు విధించి, సీజ్ చేశారు. టాటా మ్యాజిక్‌లో ఉన్న ప్రయాణీకులు సుమారు 30మందిని వేములవాడ వెళ్తున్న బస్సులో ఎక్కించి పంపించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్‌కుమార్, డిపో మేనేజర్ లక్ష్మీ ప్రసున్న, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మహేందర్‌రెడ్డి, లక్ష్మణ్, నౌసిలాల్, తిరుమలరావు, శ్రావణ్‌లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కార్పొరేషన్‌లో మద్యం బెల్ట్‌షాపులను వెంటనే మూసివేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్‌లో మద్యం బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని 25వ డివిజన్ కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఒక ప్రకటనలో ఎక్సైజ్ అధికారులను డిమాండ్ చేశారు. నివాసాల మధ్యలో 24గంటల పాటు మద్యం ఏరులై పారుతుందని, అర్ధరాత్రి సమయాల్లో చిత్తుగా మద్యం సేవించిన వారు గొడవలు సృష్టిస్తూ సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎక్సైజ్ అధికారులు, పోలీసులు బెల్ట్‌షాపులను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బెల్ట్‌షాపుల నిర్వహకులు



ఎక్సైజ్ అధికారుల మధ్య మామూళ్ల మత్తులో కొనసాగుతూ ఉండటంతో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో ఒక్కో డివిజన్‌లో పదుల సంఖ్యలో మద్యం బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని ఆరోపించారు. 24గంటల పాటు తాగుబోతులకు ఈ షాపులు అడ్డాలు గామారాయని, దీంతో చిత్తుగా మద్యం తాగిన వారు కాలనీలలో వీరంగం సృష్టిస్తున్నారని ఆరో పించారు. ఈ విషయంలో గతంలో పలు మార్లు ఎక్సైజ్ అధికారులు దృష్టికి తీసు కెళ్లామని కార్పొరేటర్ పేర్కొన్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మద్యం బెల్ట్ షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు.

## పెళ్లికూతురుకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామానికి చెందిన నిరుపేద అమ్మాయి ఇడగొటి శారధ కు ఇటీవల పెళ్లి నిశ్చయం కాగా వారి పరిస్థితిని గ్రామ బిఆర్ఎస్ నాయకులు,శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్‌కు తెలుపగా స్పందించి,ఆర్థిక సహాయం,చీరను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శారదకు బహుకరించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన శారద కుటుంబ సభ్యులు,గ్రామ నాయకులు.ఈ కార్యక్రమంలో గాదె శ్రీనివాస్,బత్తిని మహేష్,గుగ్గిళ్ల శ్రీపాల్,కట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ అధికారులతో సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో శుక్రవారం ఎస్సారెస్పీ అధికారులతో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు.జగిత్యాల నియోజవర్గ పరిధిలో ఎస్సారెస్పీ నీరు విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరగా ఈనెల 18 నుండి నీరు విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.ధర్మసముద్రం,కండ్లపల్లి చెరువులకు సైతం నీరు విడుదల చేయాలని అన్నారు.గుట్రాజ్‌పల్లి,గుల్లపేట్‌లలో చెక్‌డ్యాంలను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా బీట్‌బజార్ ప్రైమరీ,ఓల్డ్ హైస్కూల్,గర్ల్స్ హైస్కూల్,పోర్ట్‌హై స్కూల్ ఉర్దూ మీడియంలలో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సిఈ శ్రీనివాస్,ఈఈ ఎచ్ ఖాన్,డిఈ వాజిడ్ అలీ,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా బోనగిరి నరేష్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా బోనగిరి నరేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.జగిత్యాల జిల్లాలో పశుసంవర్ధక శాఖలో ఈడీగా పనిచేస్తున్న నరేష్ జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా పని చేస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి నరేష్‌ను జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నరేష్ పదవి బాధ్యతలు స్వీకరించారు.

## సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా చేపట్టాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఘనంగా చేపట్టాలని ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ సూచించారు. శుక్రవారం సిఇఆర్ క్లబ్‌లో యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలతో ఆవిర్భావ వేడుకలపై సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 19న ఉత్తమ పర్యావరహిత గృహాల నిర్వహణ, 21న దీపాలంకరణ పోటీలు, అదే రోజు అ బ్దుల్ కలాం స్టేడియంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని, విజేతలకు వేడుకల సందర్భంగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన వేడుకలలో మహిళలు అన్ని రకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఉత్పత్తులను ప్రదర్శించాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సేవా మహిళలు, ఫ్యాకల్టీ మహిళలు రాజేశ్వరీ, వెంకట లక్ష్మి, సుజాత, లత, మంజూల, లత, సునీత తదితరులున్నారు.

## ప్రజా సంగ్రామయాత్రను చూసి ఓర్వలేకనే విమర్శలు

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని, ప్రజా సంగ్రామ యాత్రను చూసి ఓర్వలేకనే టిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లవన్ మాట్లాడుతూ కరోనా కష్టసమయంలో కేంద్ర ప్రభుత్వం వందకోట్ల మంది భారతీయులకు కేంద్ర ప్రభుత్వం కరోనా వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే రైతులను కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఆదుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కనీసం ఏకకాలంలో లక్ష రూపాయలు మాఫీ చేయలేదని అలాగే ఉచిత ఎరువులు పంపిణీ సైతం చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంగెపు గంగారాం, పిల్లి శ్రీనివాస్, కస్తూరి శరత్, గాజు భాస్కర్, పోగుల గుండయ్య, సింధూ, తిరుమల్‌దాసు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ సాగు పద్ధతితో అధిక లాభాలు

### - ఎఓ చిందం శ్రీకాంత్

ముత్తారం, ప్రభాతవార్త.

డ్రమ్ సీడర్ సాగు పద్ధతితో రైతులు అధిక లాభాలు గడించవచ్చని



ముత్తారం వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం మండలంలోని హరిపురం గ్రామంలో డ్రమ్ సీడర్ ద్వారా వ్యవసాయ సాగుపై రైతులకు ఆయన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ విధానంలో ఎకరానికి కేవలం 12 నుంచి 15 కిలోల విత్తనం సరిపోతుందని, నాటు వేసే కూలీల అవసరం ఉండదని, తద్వారా పెట్టుబడి తగ్గి, వచ్చిన పంట ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. అనంతరం మచ్చుపేట గ్రామంలోని పందుల రమేష్ అనే రైతు వ్యవసాయ పొలం డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగు వేసే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు, ఎఇఒ జి.హారిక, పంచాయతీ సెక్రటరీ ప్రవళిక, రైతులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ, గెల్లు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు కుమారుడు వెంకట రమణ రావు వివాహ విందు వేడుకలకు అదే గ్రామంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో శుక్రవారం జరుగగా దీనికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర టిఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, పంచాయతీ ఏఈ రాంబాబుతో వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకలకు హాజరైన బిజెపి నేతలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో అదే గ్రామానికి చెందిన బుర్ర సదానందం కుమారుడు హరికృష్ణ రజిత శుక్రవారం వివాహం జరుగగా బిజెపి హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మాజీ విండో చైర్మన్ పెద్ది మల్లారెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఆదిరెడ్డి, సర్పంచ్ ఎనగంటి విజయ శ్రీనివాస్ తో పాటు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.




## రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు

### -ఎలిగేడు సింగిల్విండో చైర్మన్ గోపు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు సహకార సంఘం పరిధిలోని రైతులకు కావాల్సిన డిఎపి 20 20 అడుగు మందులు తెలంగాణ సీడ్ 118 ఎన్బిరకం వెయ్యి పది వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు వారి ఆధార్ కార్డు రైతు పట్టాదార్ పాస్‌బుక్ తెచ్చి ఎరువులను తీసుకోవచ్చని ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మార్క్ఫెడ్ ద్వారా వచ్చిన డిఎపి 20 20 ఎరువులను ఎలిగేడు,సుల్తాన్‌పూర్,శివపల్లి గోదాములతో నిలువ ఉంచామని కావలసిన రైతులు బ్యాంక్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.

## ప్రమాదపు అంచున జనసంచారం

### కరెంటోల్ల చిత్రమా ? పంచాయితీ వాల్ల విచిత్రమా ?

చిగురుమామిడి, ప్రభాతవార్త



ప్రమాదపు అంచున ఉన్న ఈ దృశ్యాన్ని చూస్తే ఎవరికైనా ఝుల్లుమంటుంది. ఇంత నిర్లక్ష్యంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఓ వైపు, మరో వైపు ఇనుముతో తయారుచేయబడిన ఓ టేలాను ఏర్పాటుచేసిన దృశ్యాన్ని చూసిన పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇది కరెంటోల్ల చిత్రమా లేదా గ్రామపంచాయితీ వాళ్ళ విచిత్రమా ? అని చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. శుక్రవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు ఈ దృశ్యం చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టు ఎటువంటి రక్షణ వలయం లేకపోగా దానికి అతి సమీపంలోనే ఇనుప టేలాను ఏర్పాటు చేయడం, వర్షం కురిసే సమయంలో షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి నెలవుగా మారనుంది. ఇలా ఎవరికి వారే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పోతే జరిగే ప్రమాదానికి బాధ్యులు ఎవరు ? ఇప్పటికైనా ఈ ప్రమాదకర స్థలంలో తగు జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయితీని, విద్యుత్ శాఖను కొండాపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దేవస్థాన షాపును వేలంలో పొందండి

### ఆలయ ఈవో వేణుగోపాల్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని ప్రధాన కూరగాయల ముందు ఉన్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం షాప్‌ను మూడేండ్ల కాలపరిమితికి అద్దెకు ఇచ్చేందుకు వేలం నిర్వహిస్తున్నామని ఆసక్తి కలిగిన వారందరు వేలంలో పాల్గొనాలని ఆలయ ఈవో వేణుగోపాల్ కోరారు.శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో 2023 జనవరి 01 నుంచి 2025 డిసెంబర్ 31 మూడేండ్ల కాలానికి నెలవారీ అద్దె ప్రాతిపదికన కిరాయికి ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.గతంలో ఈ షాప్‌ను పొందిన వ్యక్తె నిబంధనల ప్రకారంగా వ్యవహరించని నేపథ్యంలో కొత్త టెండర్ నిర్వహిస్తున్నామని ఆసక్తి కలిగిన వారందరు టెండర్లో పాల్గొనాలని ఆలయ ఈవో వేణుగోపాల్ కోరారు.

# నిరుపేదలు ఆత్మగౌరవంగా జీవించడానికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు

### అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇల్లు

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నిరుపేదలు ఆత్మగౌరవంగా జీవించడానికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందజేయడం జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ అర్బన్ హౌసింగ్ కాలనీ కెసిఆర్ కాలనీ,నూకపల్లిలో మోడల్ హౌస్ కాలనీని సందర్శించి,అనంతరం డబుల్ బెడ్‌రూం ఇండ్లకు నీటి వసతి సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పరిశీలించారు.దేశంలో ఎక్కడాలేని విధంగా 300 కోట్లతో 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం జగిత్యాల పట్టణంలో ఇల్లులేని నిరుపేదలు, అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ రూం ఇండ్లను అందిస్తామని దేశంలో ఎక్కడాలేని విధంగా 300 కోట్లతో 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టామని ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ అన్నారు.6 కోట్లతో ఈనెల 21వ తేదీనా పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ ఉన్నందున పట్టణ ప్రజలు అందరూ రావాలని ఎమ్మెల్యే ఆహ్వానించారు.7 కోట్లతో డబుల్ బెడ్‌రూం ఇండ్లకు నీటి సౌకర్యార్థం పంపు,పైప్‌లైన్ వేయడం జరిగిందన్నారు.10 కోట్లతో సిసిరోడ్డు నిర్మాణం,సెప్టిక్ ట్యాంక్, డ్రైనేజి, కరెంట్, నీటి వసతుల కల్పన కోసం 25 కోట్లు కేటాయించడం జరిగింది. నిజమైన నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లనిర్మాణం చేశామని ఎమ్మెల్యే అన్నారు.జగిత్యాల పట్టణ ప్రజలకు కెసిఆర్ యొక్క కానుక డబుల్‌బెడ్‌రూం ఇండ్లు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు కత్రోజ్ గిరి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,ఈఈ రహమాన్, డిఈ మిలింద్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు కలిగేలా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు

### - పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ప్రమాదంలో గాయపడిన, చనిపోయిన బాధితుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు రహాదారులపై ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ అత్యవసర పరిస్థితులల్లో ఉన్న వారికి, వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్ హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుక్కలగుడూర్, పెద్దపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబ సభ్యులు, సన్నిహితులు నష్టపరిహారం కోసం కొంత మంది స్వార్థం, స్వలాభం పొందే వారి ప్రోద్భలంతో రోడ్లపైకి వచ్చి రాస్తారోకోలు, ధర్నాలు చేయడం జరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన సాధారణ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది తప్ప సమస్యలు పరిష్కారం కావని, బాధితులకు ఏదైనా నష్టపరిహారం కావాలనుకుంటే చట్టపరంగా కోర్టుల ఆదేశాలు, నిర్ణయం ద్వారా పొందాలని, అలాకాక ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటనే ధ్యేయం

### ప్రతిపక్ష అసత్యపు ప్రచాలరాలను నమ్మద్దు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్

ప్రభాతవార్త,గంగాధర..



ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్ళి నెరవేర్చుతున్నాని ప్రతిపక్షనాయకుల అసత్యపు ప్రచారం నమ్మవద్దని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లి నుండి కొండాయపల్లి గ్రామానికి వెళ్ళే రోడ్డుకు తారు రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించారు. ఎన్నికల్లో ఇచ్చినట్లు తారు రోడ్డుగా మార్చుతానని హామి ఉచ్చినట్లు గుర్తు చేశారు. తాను ఇచ్చిన మాట ప్రకారం 1కోటి33క్షలో నిధులు మంజూరు చేయించానని అన్నారు. పనులను త్వరిత గతిన పూర్తి చేయిస్తానని అన్నారు.గ్రామీణ ప్రాంతాల రోడ్ల అబివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో మండల జెడ్పిటిసి సభ్యులు పుల్కం అనురాధ నర్సయ్య,సింగిల్విండో చైర్మన్ దూలం బాలగౌడ్,మండల పరిషత్ ఉపాధ్యక్షులు కంకణాల రాజగోల్‌రెడ్డి,బిఆర్ఎస్ మండలాధ్యక్షులు మేచినేణి నవీన్‌రావు,ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి,గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లాడ్జి, ఫంక్షన్ హాల్స్‌లలో వచ్చే వారి వివరాలను తప్పక నమోదు చేయాలి

### - పెద్దపల్లి ఎసిపి సారంగపాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



లాడ్జి, ఫంక్షన్ హాల్స్‌లలో వచ్చే వారి వివరాలను తప్పక నమోదు చేయాలని పెద్దపల్లి ఎసిపి సారంగపాణి సూచించారు. లాడ్జ్, ఫంక్షన్ హాల్స్, రెస్టారెంట్, హోటల్స్‌ల యాజమానులతో పెద్దపల్లి సిఐ ఆధ్వర్యంలో పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి పెద్దపల్లి ఎసిపి సారంగపాణి హాజరై వారికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ జిల్లా కేంద్రం కావడంతో పట్టణం రోజు రోజు కు అభివృద్ధి చెందుతుందని, రోడ్డు, రైలు మార్గాలు ఉండటంతో ఇతర ప్రాంతాల నుంచి కొత్త వ్యక్తులు వస్తూ పోతుంటారని, కావునా లాడ్జ్, ఫంక్షన్ హాల్స్, హోటల్స్, రెస్టారెంట్స్, యాజమానులు విధిగా సిసి కెమరాలు కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేరస్థులను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎవరైనా అనుమానితులు, అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం తీసుకోవాలి

### గంగాధర జెడ్‌పిటిసి పుల్కం అనురాద నర్సయ్య

ప్రభాతవార్త,గంగాధర.



మనిషి శరీరానికి అవసరమైన పోషక విలువలతో కూడిన సంపూర్ణ ఆహారం తీసుకోవాలని గంగాదర జెడ్‌పిటిసి సభ్యులు పుల్కం అనురాధ నర్సయ అన్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో శుక్రవారం న్యూట్రేషన్ షాప్‌ను ప్రారం బించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మనిషి జంక్‌ఫుడ్ తినడం వలన ఆరోగ్యం చెడుతుందని అన్నారు. శరీరానికి అవసరమైనా పోషకవిలువలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల శరీర దృఢత్వంతో పాటు ఎలాంటి రుగ్మతలు ఉండవని అన్నారు. ప్రతి రోజు వ్యాయమం చేయాలని సూచించారు. దీనితో మానసిక ప్రశాంతత కలిగి ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో గంగాధర మండల పరిషత్ ఉపాధ్యాక్షులు కంకణాల రాజగోపాల్‌రెడ్డి,ఎంపిటిసి అట్ల రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# బిసిల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## - బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజల శ్రీనివాస్‌గౌడ్

మంథని రూరల్ - ప్రభాతవార్త



బీసీల పట్ల కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బిసిల హక్కుల సాధనకోసం డిసెంబర్ 2 నుండి జనవరి 8 వరకు పాలమూరు నుండి పట్నం వరకు నిర్వహిస్తున్న పోరుయాత్రలో భాగంగా గురువారం రాత్రి మంథనికి వచ్చిన సందర్బంగా సందర్బంగా పాతపెట్రోల్ బంక్‌వద్ద బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి పెండ్యాల రామ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడతూ రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్శిటీలకు అనుమతులు ఇచ్చి విద్యను వ్యాపారం చేశారన్నారు. ప్రైవేట్ యూనివర్శిటీలను రద్దు చేయని పక్షంలో 2023లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరూ ఓటును ఆయుధంగా చేసుకుని బుద్ది చెపుతారన్నారు. విద్యార్థుల బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణాలో ఫీజు రియంబర్స్‌మెంటు కోసం రోడెక్కి పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రుల జీతీలు పెంచుకుంటున్నారే తప్ప విద్యార్థుల మెస్ చార్జీలను, స్కాలర్‌షిప్పులను పెంచటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, బిసి నాయకులు గోటికార్ కిషన్, గుండోజు ప్రవీణ్, గుండోజు భాస్కర్, మంథని సురేశ్, గుండా రాజు, పెండ్యాల శ్రీదర్, రాపర్తి అఖిల్, లింగమూర్తి, పర్శవేన రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ చైర్మన్ చిక్కాల నామినేషన్ తిరస్కరించాలి

## - బిజెపి పట్టణ అధ్యక్షుడు అన్నల్‌దాస్ వేణు

## - సెస్ కార్యాలయం ఎదుట బిజెపి ఆందోళన

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 16, ప్రభాతవార్త :






మాజీ సెస్ చైర్మన్, తంగళపల్లి నుంచి డైరెక్టర్‌గా పోటీ చేస్తున్న చిక్కాల రామరావు నామినేషన్‌ను తిరస్కరించాలని కోరుతూ బిజెపి పట్టణ అద్యక్షుడు అన్నల్‌దాస్ వేణు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశాడు. చిక్కాల రామరావు నామినేషన్ తిరస్కరించాలని డిమాండ్ చేస్తూ సెస్ కార్యాలయం ఎదుట శుక్రవారం బిజెపి నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్బంగా పట్టణ అద్యక్షుడు వేణు మాట్లాడుతూ బకాయిలు ఉన్న వారికి ఓటు హక్కు ఇవ్వడం లేదని అవినీతికి పాల్పడిన వ్యక్తి నామినేషన్ వేసేందుకు అనర్హుడేనని ఆయన నామినేషన్ తిరస్కరించాలని ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గతంలో సెస్ చైర్మన్‌గా పని చేసిన సమయంలో రామరావు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని ఆయన నామినేషన్ తిరస్కరించాలని డిమాండ్ చేశారు. నామినేషన్ తిరస్కరించని పక్షంలో తాము ఎన్నికల అధికారిపై హైకోర్టుకు వెళుతామని హెచ్చరించారు. వెంటనే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న రామరావు నామినేషన్ తిరస్కరించాలని డిమాండ్ చేశారు. బిజెపి ఆందోళన నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని చిట్యాలపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహించారు. ఈ మేరకు మండల వ్యవసాయాధికారి వి. వంశీకృష్ణ డ్రమ్ సీడర్ ద్వారా సాగుచేసే పద్దతిపై రైతులకు అవగాహన పరిచారు. విత్తన మోతాదు కలుపు మందు, పిచికారి విత్తనం వేసే పద్దతిపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన పరిచారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలనుతప్పకుండా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణాధికారి సాయిప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విష్ణువర్ధనాచార్యుల జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతిఆలయంలో వేద పండితులు వేద పాఠశాల నిర్వహకులు ఆచార్యులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా అర్చన పూజ కార్యక్రమాలను నిర్వహించి అమ్మవారి, ఆచార్యుల ఆద్వర్యంలో మంగళశాసనములను తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు పూజ కార్యక్రమాలను నిర్వహించి శుబాకంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో హిందుధర్మస్థపనకు మరింత కృషి చేసి విస్తృత పరచాలని వారి సేవలను అందించాలని కాంక్షించారు. రామడుగు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో హిందూ ధర్మ పరిరక్షణ కోసం వేద పాఠశాలను నిర్వహిస్తూ హిందు ధర్మాన్ని కాపాడుతున్న ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబోజి శేఖర్, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, తమ్మడి కనకరాజు, కునమల్ల దేవానంద్, కుర్మచలం రత్నాకర్, కడారి రవికుమార్, నాగోతు వినోద్‌కుమార్, మొలుమురి రమేష్, తదితరులు పాల్గోన్నారు.

# కబడ్డీ, వాలీబాల్ పోటీల నిర్వహణ

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



శివరుద్ర యూత్ అసోసియోషన్ శ్రీరాములపల్లి ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు అధ్యక్షులు గుత్తికొండ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పావని, మండల ఎస్ఐ తోట తిరుపతిలు పాల్గొని గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేసి రాబోయే కాలంలో వీరందరూ ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. అనంతరం గెలిచిన వారికి బహుమతులను అందజేశారు. కబడ్డీలో ప్రథమ బహుమతి శ్రీరాములపల్లి, ద్వితీయ బహుమతిని సిరిసేడు గ్రామస్థులు కైవసం చేసుకోగా, వాలీబాల్ ఆటలో మొదటి బహుమతి మల్లారెడ్డి పల్లి, రెండో బహుమతి ఆబాదీ జమ్మికుంట గ్రామాలు గెలుపొందగా వారికి బహుమతులను అందజేశారు. అదేవిధంగా విజయ్ దివాస్ సందర్భంగా మాజీ ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలక వర్గం, క్రీడాకారులు, యువకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అన్నివర్గాలతో పాటు యువతను మోసం చేసిన కెసిఆర్

## - బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అన్నివర్గాలతో పాటు భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడే యువతను కూడ నిర్వీర్యం చేసేవిధంగా మోసం చేశాడని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అనా ్నరు. శుక్రవారం మంథని పట్ట ణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని మల్హర్ మండలంలోలని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన 20మంది యువకులు బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువాకపి ్ప ఆహ్వానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి దారుణంగా మోసం చేశాడని అదేవిధంగా లక్ష ఉద్యోగాలు ఇస్తానని మాట తప్పాడని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ప్రభుత్వంలో యువతకు ఏలాంటి భరోసా లేదని అందుచేతనే నేడు యువతరం రాష్ట్ర వ్యాప్తంగా బిజెపిలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈ సందర్బంగా యువకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అదేవిధంగా మంథని నియోజకవర్గంలో సునిల్‌రెడ్డి నాయకత్వంలో యువతకు ఉపాధి దొరుకుందన్నారు. సునిల్‌రెడ్డిని ఎమ్మెల్యే చేసేవిధంగా తాము నిరంతరం కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శక్తికేంద్ర ఇంఛార్జీ నూకల మహేందర్ పాల్గొన్నారు.

# స్వదేశీ ఆగమన వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

భగవతి పాఠశాల చైర్మన్ రమణరావు, కరస్పాండెంట్ విజయలక్ష్మి విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా, శుక్రవారం నగరంలోని పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల



ఉపాధ్యా యులు, విద్యార్థులు వారికి స్వాగతం పలికారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విదేశీ పర్యటన అనుభవాలను ఉపాధ్యాయులు, విద్యార్థులతో పంచుకున్నారు. భగవతి స్కూల్‌కి గ్రీన్ స్కూల్ అవార్డు రావాడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విజయ్ దివస్ వేడుకలను నిర్వహించి సైనికుల త్యాగాలను స్మరించుకున్నట్లు పేర్కొన్నారు.

# ఎస్సారెస్పి డి-29 ఆయకట్టు రైతులు ఎస్సారెస్పి నీటిని సద్వినియోగం చేసుకోవాలి

## -కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వాకిటి సత్యంరెడ్డి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఎస్సారెస్పి డి-29 ఆయకట్టు రైతులు ఎస్సారెస్పి నీటిని సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వాకిటి సత్యంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పి నుండి మెయిన్ కెనాల్‌కు నీటిని 3 రోజుల వరకు సంబంధితాధికారులు వదిలిన సందర్భంగా రైతులు తమ పొలాల సమీపన గల పిల్ల కాలువలను శుభ్రం చేసుకోవాలని తెలిపారు. ఉపాధి హమీ అవకాశముంటే వారితోనే కెనాల్‌లను శుభ్రం చేయించుకోవాలని తెలిపారు.

# కరీంనగర్ గడ్డ టీఆర్ఎస్ అడ్డా

**- రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయం తథ్యం**
**- బండి పాదయాత్రతో తెలంగాణకు ఒరిగింది ఏమిలేదు**
**- నడ్డా ఏ ముఖం పెట్టుకుని కరీంనగర్ వచ్చావ్?**
**- టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి.రామకృష్ణా రావు**



**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ గడ్డ టీఆర్ఎస్ పార్టీ అడ్డా అని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,సుడా చైర్మన్ జివి రామకృష్ణా రావు అన్నారు.శుక్రవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రామకృష్ణా రావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ విజయం తథ్యం అని తెలిపారు.స్వంత రాష్టం హిమచల్ ప్రదేశ్‌లో ఓటమి పాలై తెలంగాణ రాష్ట్రానికి వచ్చి నీతులు భోదిస్తున్నావా అని,బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఉద్దేశించి మాట్లాడారు.ఇంట్లో గెలువని నడ్డా రచ్చ ఎలా గెలుస్తావ్ అని ప్రశ్నించారు.నడ్డా,బండి రెండు దొందు దొందే అని అన్నారు.బిజెపి 5 ప్రజా సంగ్రామ యాత్రలు చేసి,మునుగోడు ఉప ఎన్నికల్లో ఓటమి పాలైన విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు.కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై మాట్లాడే బిజెపి నాయకులు చిత్త శుద్ధి ఉంటే కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఎంత అవినీతి జరిగింది,ఎవరు చేసారో చెప్పండి అని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి ఏం తెలుసు,నడ్డాకి ఓపిక ఉంటే తెలంగాణ పల్లెల్లో తిరుగుతే అప్పుడు తెలుస్తుంది,ప్రాజెక్టు విలువ అని తెలిపారు.దేశంలోనే అధిక వరి పండించిన రాష్టం తెలంగాణ అని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై విమర్శలు చేయడం బిజెపి నాయకులు ఇప్పటికైనా మానుకోవాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణకి మెడికల్ కాలేజీలు ఎందుకు ఇవ్వలేదు,కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి ఎందుకు జాతీయ హోదా కల్పించలేదని ప్రశ్నించారు.హైదరాబాద్‌కి రావల్సిన ఐ.టి.ఐ.ఆర్ ఎందుకు బెంగళూరుకి మార్చారో తెలపాలని డిమాండ్ చేశారు.ప్రధాని నరేంద్ర మోడీ 4 బొగ్గు గనులను ప్రైవేటికరణ చేయాల్సిన అవసరం ఎం వచ్చిందనీ అన్నారు.'సబ్‌క సాత్ సబ్‌క వికాస్'కాదు సబ్‌క సత్ సబ్‌క వీనాశ్‌లాగా బిజెపి పరిపాలన దేశంలో ఉందని మండిపడ్డారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి పాదయాత్రతో తెలంగాణకు ఒరిగింది ఏమి లేదని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ మీటింగ్‌లకు,బిజెపి మీటింగ్‌లకు వ్యత్యాసం చాలా ఉందన్నారు.బిజెపి బహిరంగ సభ అట్టర్ ఫ్లాప్ అని తెలిపారు.కరీంనగర్ బిజెపికి అడ్డా అని అంటున్నా,బిజెపి పార్టీకి కనీసం ఒక్క జడ్పీటీసీ కానీ ఎంపీపీ కానీ,మున్సిపల్ చైర్మన్లు,ఎమ్మెల్యేలు కానీ లేరనీ అగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ టీఆర్ఎస్ అడ్డా అని బిజెపి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. హిందూ ధర్మ రక్షణ కోసం కష్టపడుతున్న అని అంటున్న బండి సంజయ్, ఎంపీ పదవికి రాజీనామా చేసి ఏదైన మఠానికి అధిపతి కావాలని పేర్కొన్నారు. సీఎం కేసిఆర్,బిఆర్ఎస్‌తో ముందుకు పోతుంటే బిజెపి వాళ్ళకు గుండె పోటు వస్తుందని అందుకే,ఆరోపణలు చేస్తున్నారనీ అన్నారు. అడ్డ దారిలో తెలంగాణ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నంలో అడ్డంగా దొరికిన, బిజెపి బ్రోకర్స్ జైలు పాలు అయ్యారని గుర్తు చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ,టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ సంఘం నిధులు స్వాహా

**- విచారణలో అవినీతి బయటపడ్డ చర్యలు తీసుకోని అధికారులు**
**- సొంతానికి రూ.3 లక్షల 18 వేలు వాడుకున్న సీఏ**
**- బహిరంగ విచారణలో తప్పు చేసినని ఒప్పుకున్న చర్యలు శూన్యం**
**- రికవరీ పేరిట సీఏను విధుల్లో కొనసాగించిన ఐకేపీ అధికారులు**
**- నిధులు వాడుకున్న చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని స్థానికుల ఆగ్రహం**
**- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నా స్థానికులు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలతో పాటు ఆర్థికస్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళ సంఘాలను బలోపేతం చేస్తుంటే, మరోపక్కా సంఘం నిధులు స్వాహా చేసిన అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. మహిళ సంఘం ద్వారా రుణం పొందిన సభ్యురాలు ప్రతి నెల చెల్లించే కీస్తి అలస్యం చేస్తేనే హడావిడి చేసి, ముక్కుపిండి సంఘానికి రుణం చెల్లించేలా చర్యలు తీసుకునే అధికారులు, సీసీలు, అలాంటి వారి ముందే స్త్రీ నిధి నిధులు కాజేసిన పట్టించుకోకపోవడం పై స్థానికులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు. సభ్యురాలు సంఘానికి చెల్లించే రుణం ఒక్కరోజు అలస్యం అయితే పెనాల్టీ వేసే అధికారులు ఏకంగా సంఘం సీఏ సొంతానికి స్త్రీనిధి నిధులు రూ.3 లక్షల 18 వేల వాడుకున్ననని సంఘ సభ్యులు, స్థానికుల ముందు ఒప్పుకున్న చర్యలు తీసుకోకపోవడం పై పలు అనుమానాలకు తావిచ్చిన ఘటన కోనరావుపేట మండలం సుద్దాలలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు,అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సంఘవి గ్రామ సమైక్యకు చెందిన స్త్రీ నిధి నిధులు రూ.3 లక్షల 18 వేలు సీఏగా పని చేస్తున్న కవిత సొంతానికి వాడుకున్నది. దీని పై పలు అనుమానాలు వచ్చిన సంఘ సభ్యులు ఫిర్యాదు మేరకు ఐకేపీ ఏపీఎం దేవరాజు,అసిస్టెంట్ స్త్రీ నిధి మేనేజర్ వసంత, సీసీలు శ్రీదేవి, జనార్ధన్‌రెడ్డి, మండల సమైక్య అకౌంటెంట్ సంతోష, జిల్లా సిబీవో అంజిలు మహిళ సంఘ భవనంలో విచారణ జరిపారు. ఈ విచారణలో స్త్రీ నిధి నిధులు రూ. 3 లక్షల 18 వేలు సీఏ కవిత సొంతానికి వాడుకున్నట్లు నిర్థాణ అయింది. దీంతో వెంటనే ఆ నిధులు సంఘంలో జమా చేయించారు. కాగా నిధుల సొంతానికి వాడుకున్న కవితను వెంటనే విధుల నుంచి తొలగించాలనీ స్థానికులు సంఘం వద్దకు చేరుకోని అధికారులకు విన్నవించుకున్నారు. దీంతో గ్రామ సమైక్య సభ్యులు తీర్మాణం మేరకు చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పడంతో, సంఘ సభ్యులు ఒక్కసారి ఆవకాశం ఇచ్చి, మరోమారు తప్పు చేస్తే విధుల నుంచి తొలగిస్తామని తీర్మాణం చేయడంతో అధికారులు చేసేది ఏమి లేక వెళ్లిపోయారు. గతంలో కూడా సీఏ కవిత బ్యాంకులో జమా చేయాల్సిన డబ్బులు సొంతానికి వాడుకోని అలస్యంగా బ్యాంకులో జమా చేయడంతో పెనాల్టీ రూ.18 వేలు వేసిన అధికారులు,ఆ సమయంలో వార్నింగ్ ఇచ్చి, మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులే, తిరిగి రూ.3 లక్షల 18 వేల సొంతానికి వాడుకున్న చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. అదేవిధంగా కొన్ని సంఘాల్లో సీఏ కవిత సభ్యుల పేరుతో రూ.లక్షల్లో రుణాలు తీసుకుందనీ, ఆవి కూడా అధికారుల దృష్టికి వచ్చి ఏమి చర్యలు తీసుకోలేదని, అందిరి ముందుకు అవినీతికి పాల్పడిన అని ఒప్పుకున్న సీఏ విధుల నుంచి తొలగించే వరకు విరమించేది లేదని మాజీ ఎంపీటీసీలు కచ్చకాయల ఎల్లయ్యా, శ్రీరామోజీ ప్రేమల, మాజీ సర్పంచ్ కె.బాలరాజు, మాజీ వార్డు సభ్యులు ఉప్పుల గంగయ్యా, సుంకరిరెడ్డి, నీరటి సంజీవ్, నాయకులు కుంటెలి రాజయ్యా,దేవయ్యా,రమేష్,సుధాకర్‌లు తెలిపారు. ఈ విషయమై ఏపీఎం దేవరాజును 'వార్త' వివరణ కొరగా స్త్రీనిధి నిధులు రూ.3 లక్షల 18 వేలు సొంతానికి వాడుకున్న విషయం విచారణలో తెలిందన్నారు. కానీ సీఏను విధుల నుంచి తొలగించాలన్నా సంఘ సభ్యుల తీర్మాణం మేరకు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అవినీతి పై తమ నివేధికను పీడీ దృష్టికి తీసుకవెళ్లుతామన్నారు. తదుపరి విచారణ పీడీ ఆదేశాల మేరకు తీసుకుంటామన్నారు. స్థానికులు మాత్రం సీఏను తొలగించాలని డిమాండ్ చేసినప్పటికి, సంఘ సభ్యుల తీర్మాణం మాత్రం సీఏ కవితనే కొనసాగించి, మరోసారి ఆవకాశం ఇవ్వాలని తీర్మాణం చేయడం జరిగిందన్నారు. మూడు నెలలు సీఏ సక్రమంగా విధులు నిర్వహించకపోతే కచ్చితంగా విధుల నుంచి తొలగిస్తామన్నారు.సొంతానికి వాడుకున్న రూపాయాలు సంఘంలో సీఏ జమ చేసిందన్నారు.కానీ ఈ విషయమై స్థానికులు మాత్రం సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామన్నారు.





# జిడికె 7ఎల్ఇపి గనిని సందర్శించిన ఆర్టీసీ ప్రతినిధుల బృందం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** టిఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని జిడికె 7ఎల్ఇపి భూగర్భ గనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న క్రమంలో అక్కడ ఏర్పాట్లపైన శుక్రవారం ఆర్టీసీ ప్రతినిధుల బృందం పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. వారు ముందుగా ఏరియా జిఎం ఎ.మనోహర్‌తో సమావేశమై ఏర్పాట్లపై కూలంకషంగా చర్చించారు. అనంతరం వారు జిడికె 7ఎల్ఇపి భూగర్భ గనిలోకి దిగి పర్యాటకులు సందర్శించే ఏరియాను పరిశీలించారు. గని సందర్శించిన అనంతరం సందర్శకులు తిలకించేందుకు ఏర్పాటు చేయు సింగరేణి సంస్థకు సంబంధించిన నమూనాలు, మైన్స్ రెస్క్యూ స్టేషన్, ఉపరితల గని బ్లాస్టింగ్ ఏరియాల అనంతరం జైపూర్ పవర్ ప్రాజెక్ట్‌ను తిలకించేందుకు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వికెపి ప్రాజెక్ట అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎంవిటిసి మెనేజర్ శ్రీరంగా రెడ్డి, గని మెనేజర్ నీలేష్ మహేంద్ర, ఆర్టీసీ ప్రతినిధుల బృందం, ఇతర అధికారులున్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన తపస్ నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కలెక్టర్ నూతన సముదాయము ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా నాయకులు జిల్లా కలెక్టర్ జి.రవిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రవి మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగాన్ని అన్ని విధాల ముందుకు తీసుకెళ్లాలని,మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చొరవ తీసుకొని విజయవంతం చేయాలని,పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించుకోవడానికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు, రాష్ట్ర అయిల్నేని అసోసియేట్ అధ్యక్షుడు నరేంధర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వోడ్నాల రాజశేఖర్,రాష్ట్ర బాధ్యులు గడ్డం మైపాల్‌రెడ్డి, ఎలిగేటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆంథోని ప్రిన్సిపాల్, వార్డెన్ నిర్లక్ష్యంతోనే విద్యార్థి మృతి

**- సీనియర్ జడ్జి ఆగ్రహం**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండలంలోని మహాత్మానగర్ పంచాయతీ పరిధిలోని సెయింట్ ఆంథోని పాఠశాలలో డిసెంబర్ 4న విద్యార్థి బావిలో పడి మృతి చెందిన సంఘటనపై జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ, జిల్లా సీనియర్ సివిల్ జడ్జీ సుజయ్ శుక్రవారం విచారణ జరిపారు. సంఘటన జరిగిన బావిని స్కూల్ పరిసరాలను పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వివరాలు సేకించారు. ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతోనే విద్యార్థి చనిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. వారితో బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ ధనలక్ష్మి, చైల్డ్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ సంపత్ పాల్గొని పిల్లలతో వేరు వేరుగా మాట్లాడారు. ఏమైనా ఉంటే 1098 ఉచిత నంబర్‌కు ఫోన్ చేయాలని అన్నారు. అనంతరం సమీకృత బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపివో శాంత, ఎంఈవో శ్రీనివాస్ రెడ్డి, బాలల సంక్షేమ సమితి సభ్యులు విజయ్, సోషల్ వర్కర్ కవిత, చైల్డ్ లైన్ టీం మెంబర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్య తరగతి ప్రజలకు సిఎం సహాయనిధి ఒక వరం

**- గొల్లపల్లిలో 15.53 లక్షల విలువగల చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సతీసమేతంగా స్వామి వారిని దర్శించుకున్న సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్లన్నస్వామి అందరికీ సకల శుభాలను ప్రసాధించాలని,తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలతో ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండి అన్నదాత ఇంట సిరుల పంట కురువాలని,స్వామి వారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నిలువెత్తు బంగారం (బెల్లం) మంత్రి చెల్లించారు.అనంతరం గొల్లపల్లి ఎంపిడివో కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ధర్మపురి నియోజకవర్గ గొల్లపల్లి మండలం లోని వివిధ గ్రామాల 44 మంది లబ్దిదారులకు 15 లక్షల 53 వేల 500 రూపాయలు విలువ గల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ఒక పుణ్య కార్యక్రమం అని,అనేకమంది పేద ప్రజలు డబ్బులు లేక ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని,కానీ రాష్ట్ర ప్రభుత్వం వారిని దృష్టిలో ఉంచుకొని సిఎం సహాయనిధి కింద పేద ప్రజల ప్రాణాలను రక్షిస్తుందని మంత్రి కొప్పుల పేర్కొన్నారు.ధర్మపురి నియోజకవర్గంలో ఎంతో మంది పేద,మధ్య తరగతి ప్రజలకు సిఎం సహాయనిధి వరంగా మారిందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి శంకరయ్య,జడ్పిటిసి జలేందర్,వైస్ ఎంపిపి సత్యం,మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మండ్లు,వైస్ చైర్మన్ లింగారెడ్డి,గొల్లపల్లి ప్యాక్స్ చైర్మన్ డా.రాజసుమన్‌రావు,చందోళి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,ఉపసర్పంచ్‌లు,వార్డు సభ్యులు,మాజీ ఎఎంసి చైర్మన్ లింగారెడ్డి,వైస్ చైర్మన్ గంగాధర్,టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్,ప్రధాన కార్యదర్శి తిరుపతి,పట్టణ అధ్యక్షులు జలేంధర్,టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రాంచందర్‌రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు,సిఎం సహాయనిధి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.





# స్త్రీ నిధి రుణాలు ఉపయోగించుకోవాలి



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** స్త్రీనిధి జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం శుక్రవారం నాడు జిల్లా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశానికి స్త్రీనిధి జోనల్ మేనేజర్ టి.అనంత కిషోర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని మండలా సమాఖ్య ఓబీలతో,పట్టణ సమాఖ్య ఓబీలతో స్త్రీనిధి విషయాలపై చర్చించారు.జిల్లాలో ప్రస్తుతం ఉన్న క్రెడిట్ ప్లాన్ టార్గెట్,ఆచీవ్మెంట్,వివరాలను తెలియజేశారు.మండలాల వారిగా ఉన్న నిరర్థక ఆస్తుల వివరాలను సభ్యులకు తెలియజేశారు.అందుకు గల కారణాలను తెలుసుకొని ఇట్టి నిరర్థక ఆస్తులను నిర్మూలించడానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి మండల ఓబీలకు తెలియజేశారు.రికవరీ చేసిన అమౌంట్లను మన స్త్రీనిది అప్లికేషన్ ద్వారా ఎలా అడ్జస్ట్మెంట్ చేసుకోవాలో తెలిపారు.స్త్రీనిధి అనేది మహిళ సంఘాలకు సంబంధించిన సంస్థ అని,స్త్రీనిధిలో వచ్చిన లాభాలను డివిడెండు చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి ఎక్సలెన్సీ అవార్డు తీసుకున్న జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మారు సత్తవ్వను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రాజెక్టు అధికారి సుధీర్,జిల్లా సమాఖ్య కార్యవర్గం స్త్రీనిధి రీజినల్ మేనేజర్ డి.ఆనంద్ రావు,స్త్రీనిధి మేనేజర్లు మారుతి,భూకైలాష్,అసిస్టెంట్ మేనేజర్ గీతాంజలి పాల్గొన్నారు.

# దత్తత అంటే భస్మం చేయడమేనా..?

**- పోలీసు నియామకాల్లో అనుమానాలు**

**- ప్రతిపక్ష పార్టీ ఆఫీసులపై దాడిని ఖండిస్తున్నాం..!**

**- బెల్ట్ షాపులను రద్దు చేసే ఏకైక పార్టీ బిఎస్‌పి..!**

**- డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



**శంకరపట్నం, ప్రభాత వార్త:** శంకరపట్నం మండలం తాడికల్ గ్రామాన్ని దత్తత తీసుకుంటానని చెప్పిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గ్రామాన్ని పట్టించుకోకుండా కనీసం గ్రామంలోని పేదలకు ఇళ్ళు కూడా కట్టివ్వకుండా విఫలమయ్యారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దత్తత అంటే భస్మం చేయడమేనా అని ధ్వజమెత్తారు. గ్రామంలోని పేదలు ప్లాస్టిక్ కవర్ కప్పుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మొలంగూరు గ్రామంలోని కాకతీయ కాలం నాటి కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయమంటే కబ్జా చేసి మైనింగ్ చేయాలని ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారన్నారు. కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయమంటే కబ్జా చేసి మైనింగ్ చేయాలని ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారన్నారు. కోటను అక్రమిస్తే బిఎస్‌పి పార్టీ ఊరుకోదని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ముత్తారం గ్రామంలో క్రీడా ప్రాంగణం అని బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బహుజన రాజ్యాధికార యాత్రలో భాగంగా 145వ రోజు శంకరపట్నం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. గత ఎనిమిదేళ్ళుగా ఇవ్వని ఉద్యోగాలు ఎన్నికలు దగ్గర పడడంతో నోటిఫికేషన్లు ఇస్తున్నారని, ఆ ఉద్యోగ నియామకాలు కూడా సక్రమంగా జరగడం లేదన్నారు. పోలీస్ నియామకాల్లో అనేక అనుమానాలున్నాయని, దేశంలో ఎక్కడ లేని విధంగా నాలుగు మీటర్ల లాంగ్ జంప్ పెట్టి అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఎత్తు కొలిచే యంత్రాలలో కూడా లోపాలు చూపిస్తున్నాయని, కావున వెంటనే రిక్రూట్ మెంట్ బోర్డ్ స్పందించి ఎలాంటి అవినీతికి తావు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ కేంద్రంగా ఎస్‌టిలు రిజర్వేషన్లు పెంపు అంశంలో బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయన్నారు. బిసి, ఎస్‌టి, ఎస్‌టి రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ వార్ రూంపై దాడి చేయడాన్ని ఖండించారు. లిక్కర్ కేసులో సిబిఐ పిటిషన్‌ను కోర్టు విచారణకు అంగీకరించడాన్ని ఆయన స్వాగతించారు. వందల కోట్లతో ఢిల్లీలో లిక్కర్ స్కాం చేస్తూ పేదల డబ్బుతో ఢిల్లీలో కార్యాలయాలు కడుతున్నారని మండిపడ్డారు. బహుజన రాజ్యంలో ఎవరి వాటి ప్రకారం వారికి సంపద పంపిణీ చేస్తామన్నారు. ఊరురా పెరుగుతున్న బెల్ట్ షాపులు రద్దు చేసే ఏకైక పార్టీ బిఎస్‌పి అని పేర్కొన్నారు. బహుజన రాజ్యంలో పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుపేదలందరికి ఒక ఎకరం భూమి ఇచ్చి, పేద విద్యార్థులందరికి విదేశాలకు పంపి చదివిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిశాని రామచంద్రం, రాష్ట్ర కమిటి సభ్యులు జక్కని సంజయ్, రాష్ట్ర మహిళా కన్వీనర్ శిరీష, మహిళా జోనల్ కన్వీనర్ స్వరూప, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా ఇంచార్జీ మాతంగి అశోక్, నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్, మహిళా జిల్లా కన్వీనర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# సైనికులు దేశానికి చరగని ఆస్థి



**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** సైనికులు దేశానికి చెరగని ఆస్థి అని, అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపెల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విజయదివాస్ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సైనికులు దేశానికి రక్షక కవచాలు అని తెలిపారు.దేశాన్ని అన్ని వేళాల్లో కంటికి రెప్పల సైనికులు రక్షిస్తారాని ప్రశంసించారు.ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశానికి వెన్నుముకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో,భారతదేశ సైనికులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశా రక్షణకై,పోరాడి విజయం సాధించారని అన్నారు. అందుకోసమే డిసెంబర్ 16న విజయ దివాస్ వేడుకలు ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైనికుల సేవాలు వెలకట్టలేనివని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసిఎల్‌పస్ మంజూరు చేయాలని డిఈఓకు వినతి



**జగిత్యాల,ప్రభాతవార్త:**జగిత్యాల జిల్లాలో దసరా సెలవులలో సిడబ్ల్యూఎస్ఎన్ శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు సిసిఎల్‌పస్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని శుక్రవారం జగిత్యాల జిల్లా డిఈఓ జగన్మమోహన్‌రెడ్డికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జగిత్యాల జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేసింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపల్లి ప్రసాదరావు,రాష్ట్ర అయిల్నేని అసోసియేట్ అధ్యక్షుడు నరేంధర్‌రావు,రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వోడ్నాల రాజశేఖర్,రాష్ట్ర బాధ్యులు గడ్డం మైపాల్‌రెడ్డి,ఎలిగేటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక క్రమ శిక్షణకు మారుపేరు స్త్రీలు

**- మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే - మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి**

**- జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరు స్త్రీలు అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వర్తక సంఘంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో శుక్రవారం జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. మహిళలు పొదుపులు పెంచుకుని ఖర్చులు తగ్గించుకోవాలని ఆయన సూచించారు. మహిళలు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనికోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, మెప్మా పిడి రవీందర్, డిఎమ్‌సి శ్రీవాణి, ఏడిఎమ్‌సి మల్లేశ్వరి, ఎంపిడివో సతీష్ కుమార్, కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, రావికంటి రాజ్ కుమార్, పొన్నగంటి శ్రీలత, కుతాటి రాజయ్య, గ్రామీణ బ్యాంక్ ఫిల్డ్ ఆఫీసర్స్ దిలిప్, సాయిబాబా, కేడిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందిప్, యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేష్, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ మమత, కెవికె శాస్త్రవేత్త ప్రశాంతి, సిఎల్‌ఆర్పి, ఆర్‌పి తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఖాళీలన్నీ భర్తీచేయాలి

## - టిఆర్‌టిఎఫ్ ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్



**సిరిసిల్ల, ప్రభాతవార్త :**
దీర్ఘకాలంగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలన్నింటిని పదోన్నతులు, బదిలీలు నియామకాలు చేపట్టి పూర్తిస్థాయిలో భర్తీ చేసినప్పుడే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య పూర్తిస్థాయిలో అందుతుందని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున జడ్పీహెచ్ఎస్ వెంకంపేట పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడానికి వచ్చిన సందర్భంగా టిఆర్టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలంగా పర్యవేక్షణ అధికార పోస్టులైన ఎంఈవోలు, డిప్యూటీ డీఈవోల పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉండడం, నూతన జిల్లాలకు డీఈవో పోస్టులు మంజూరు లేకపోవడం, ఒకవైపు గత ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు లేకపో వడం, గత నాలుగు సంవత్సరాలుగా బదిలీలు ప్రక్రియ చేపట్టకపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తిస్థాయి విషయ నిపుణుల కొరత ఏర్పడిందన్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి ఉంటుందన్నారు. ఉపా ధ్యాయుల కొరతతో నాణ్యమైన విద్యను అంది ంచలేకపోవడం వంటి సమస్యలు ఉత్పన్న మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాల కేటాయింపులో ఉపాధ్యాయుల స్థానికత ను పరిగణలోకి తీసుకొని కారణంగా వేరే జిల్లాల కు బదిలీ కాబడిన ఉపాధ్యాయులందరికీ వారి స్థానికత మేరకు వారి సొంత జిల్లాలకు బదిలీ అవకాశం కల్పించాలన్నారు. బ్లాక్ చేయబడిన 13 జిల్లాల స్పౌజ్ బదిలీలకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల టిఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొలాస మల్లేశం, టిఆరి ఎఫ్ నాయకులు కోటగిరి ఆంజనేయులు, చెక్కిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, పాముల దేవయ్యగౌడ్, సామల రాములు, సాన బాబు, లక్ష్మణ్ తదితరులు

# అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## - మైనింగ్ ఏడి సైదులు



**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**
జిల్లాలో మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని మైనింగ్‌శాఖ సహాయ సంచాల కులు సైదులు హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం ఏరియా ప్రాంతం లో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా జరుగుతుందన్న ఫిర్యాదుల నేపథ్యంలో మైనింగ్ ఏడి తగు చర్యలు చేపట్టారు. అగ్రహారం ఏరియా ప్రాంతంలో మట్టి అక్రమ తవ్వకాలు, రవాణా అరికట్టేందుకు స్థానిక రెవెన్యూ అధికారుల సహ కారంతో 24 గంటల పాటు పనిచేసే చెక్‌పోస్ట్‌ను అగ్రహారంలో ఏర్పాటు చేశామని ఏడి తెలిపారు. ఎక్కడ ముందస్తు అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు, అక్రమ రవాణా చేపట్టవద్దని ఏడి సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా మట్టి తవ్వకాలు, అక్రమ రవాణా చేస్తే సంబం ధిత వాహనాలను సీజ్ చేయడంతో పాటు బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# విజయ్ దివాస్ సందర్భంగా యువ ఫౌండేషన్ ఘన నివాళి

**వేములవాడ, ప్రభాతవార్త :**
1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో సాధించిన విజయానికి గుర్తుగా డిసెంబర్ 16 విజయ్ దివాస్‌ను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమర జవాన్లకు ఘన నివాళి అర్పించారు. పట ్టణంలో 2కే రన్ నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పిం చారు. సాయిరక్ష జంక్షన్ నుండి ర్యాలీని రిటైర్డ్ ఆర్మీ హవల్దార్ సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1971లో జరిగిన యుద్ధం గురించి



వివరిస్తూ వారికి ఘన నివాళులు అర్పిస్తూ యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేసి ప్రజలకు ఆర్మీ గొప్పతనం వారి ప్రాణత్యాగం గురించి తెలియజేయడం అభినందనీయమ న్నారు. అనంతరం కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం విజయ్ దివాస్ సందర్భంగా రన్ నిర్వహించి వీర సైనికులకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధు లు నిర్వహిస్తున్న సైనికులను దేశ ప్రజలు మరు వకూడదని, దేశసేవ కోసం యువత ఆర్మీ, పోలీస్‌లోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోలీసు ఉద్యో గాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు 150 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.

# సెస్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## - టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని చీర్లవంచ, పాపయ్యపల్లె గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నుండి మంత్రి కేటిఆర్ బలపరిచిన సిరిసిల్లటౌన్-2 సెస్ అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణ తరపున టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు, టెక్స్‌టైల్ పార్కు పవ ర్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణిలు సెస్ ఓటర్లతో సమావేశం నిర్వహించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కొండూరి రవీందర్ రావు, గూడూరి ప్రవీణ్‌లు మాట్లాడుతూ కేటిఆర్ బలపరిచిన అభ్యర్థి దార్నం లక్ష్మీనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సెస్‌కు సంబంధించి గ్రామంలో ఏ సమ స్య ఉన్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మీకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా రామ్మోహన్, ప్యాక్స్ డైరెక్టర్ భాస్కర్ యాదవ్, సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపిటిసిలు కుంట య్య, నలువాల రేణుక జలంధర్‌రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, సింగిల్విండో డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, గ్రామ



శాఖ అధ్యక్షుడు బియ్యాల కొండలరావు, మండల యూత్ ప్రెసిడెంగ్ అవదూత మహేందర్, జవహర్‌రెడ్డి, కృష్ణభగవాన్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడ్డ అల్లాడి రమేష్ నామినేషన్ తిరస్కరించాలి

**చందుర్తి, ప్రభాతవార్త :**
సెస్ చైర్మన్‌గా కొనసాగిన కాలంలో అల్లాడి రమేష్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని వెంటనే చందుర్తి సెస్ డైరెక్టర్‌గా నామినేషన్ వేసిన రమేష్ నామినేషన్‌ను తిరస్కరించాలని బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి శ్రీనివాసరావు శుక్రవారం ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. అల్లాడి రమేష్ 13 నెలల పదవీ కాలంలో పెద ్ద ఎత్తున అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

## - డీఎస్పీ నాగేంద్రచారి



**చందుర్తి, ప్రభాతవార్త :**
ఆడపిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని వేములవాడ డిఎస్పి నాగేంద్రచారి అన్నారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన సుద్దాల దేవయ్య అనారోగ్యంతో మృతిచెందగా దేవయ్య కూతురు నిరుపేద బీటెక్ విద్యార్థి సుద్దాల రమ అనే యువతి వివాహానికి మల్లారం గ్రామానికి చెందిన ఎన్నారై సింగిరెడ్డి వెంకటరెడ్డి యువతి వివాహానికి పుస్తెమట్టెలు, పెళ్లి వస్త్రాలను శుక్రవారం డీఎస్పీ నాగేంద్రచారి అందజేశారు. రెండు సంవత్సరాల క్రితం తండ్రిని కోల్పోయి ఆత్మస్థైర్యంతో చదువుకొని బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం సాధించి కుటుంబాన్ని పోషిస్తూ పెళ్లిచేసుకుంటున్న రమను డీఎస్పీ అభినందించారు. నేటితరం ఆడపిల్లలకు రమ ఎంతగానో ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆడపిల్లలు ధైర్యంగా ఆత్మస్థైర్యంతో బ్రతకా లని చదువుకుంటేనే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొని, కుటుంబానికి అండగా ఉంటూ పెళ్లి చేసుకుంటున్న రమను ఆశీర్వదించారు. డీఎస్పీ నాగేంద్రచారి పోలీసుశాఖ తరపున వివా హానికి రెండు క్వింటాళ్ళ బియ్యాన్ని అందజేశారు. భవిష్యత్తులో పోలీసుశాఖ నిరుపేద కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో చందుర్తి ఎస్ఐ రమేష్, చందుర్తి స్పోర్ట్ స క్లబ్ చైర్మన్ మహమ్మద్ ఆజీమ్, చింతపల్లి వెంకటేశ్వరరావు, పులి నారాయణగౌడ్ ఉన్నారు.

# సెస్ డైరెక్టర్ ఎన్నికల బరిలో ఉంటాం...

## - ఎవరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్న ఇరువురు అభ్యర్థులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలం నుండి సెస్ ఎన్నికల బరిలో నిలిచి నామినేషన్ దాఖలు చేసిన బిజెపి పార్టీ ఇరువురు సీనియర్ నాయకులు ఎవరి ధీమాను వారు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. పార్టీ అధిష్టానం మద్దతు మట్ట వెంకటేశ్వరరెడ్డికే ఉందని ప్రజలకు గతంలో చేసిన సేవలే తనను గెలిపిస్తాయని బరిలో నిలబడి అందరి సహకారంతో గెలుపు సాధించి తీరుతామని అతని అనుచ రులు చెబుతుండగా, మరో అభ్యర్థి మెరుగు హన్మంత్‌గౌడ్ అనుచరులు పార్టీ గుర్తుపై పోటీ చేసే ఎన్నికలు ఇవి కాదని అధిష్టానం మద్దతు తమకు ఉంటుందని గతంలో పార్టీకి హన్మంత్‌గౌడ్ చాలా సేవ చేశాడని అది అధిష్టానానికి తెలుసని ప్రజల మద్దతు కార్యకర్తల బలంతో బరిలో నిలిచి గెలిచి పార్టీకి కానుకగా గెలుపును అప్పగిస్తామని ఎవరికి వారు ధీమాను వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఎవరైనా ఒకరు తగ్గి నామినేషన్ ఉపసంహారణ గడువులోగా ఎవరో ఒకరు తన నామినేషన్‌ను ఉపసంహారించుకుంటే బాగుండునని మెజార్టీతో బీజేపీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి తమ సత్తా చాటుకునే వాళ్ళమని పార్టీలోని సామాన్య కార్యకర్తల మనోగతం, ఎప్పుడైనా ఏదైనా జరుగవచ్చని ఎవరో ఒకరు తమ అభిప్రాయం మార్చుకోకపోతారా అని ఉపసంహారణ గడువు ఎప్పుడు ముగుస్తుందా అని ఎదురుచూస్తున్నట్లు సమాచారం. కాగా ఇరువురు అభ్యర్థుల కదలికలు అధిష్టానం చుట్టే తిరుగుతున్నాయి. ఎన్నికల ప్రచారం చేయట్లేదు అని ప్రత్యర్థి పార్టీల నాయకులు అనుకుంటే పొరబడినట్లే. నామినేషన్ల పర్వం మొదలు కాకముందు నుండే ఇరువురు అభ్యర్థులు ఎవరి ఎన్నికల ప్రచారం వారు కొనసాగిస్తూ ఓటరు మహాశయుల మద్దతు కూడగట్టుకుంటూ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తూనే ఉన్నట్లు సమాచారం.

# సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

## - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త :**
సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ కోరారు. వేముల వాడ పట్టణంలో వారి నివాసం లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ అధికార పార్టీ నాయకులు చేసిన అభివృద్ధి అక్రమాలు స్థానిక ఎమ్మె ల్యే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. మొన్న 100 కోట్ల కుంభకోణం నేడు అవినీతి అక్రమాలంటూ ప్రజలను మభ్యపెట్టడం సరికాదని, బహిర ంగంగా అవినీతికి పాల్పడిన వారిని శిక్షించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, వంటనూనె, బస్సు చార్జీలు, కరెంటు చార్జీల వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారని అది ప్రజలు గమనించాలని కోరారు. వచ్చే సెస్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం

## సంజయ్ చేసిన అభివృద్ధి శూన్యం

### -- బిఆర్ఎస్ తిమ్మాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సుధగోని సదయ్య గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త: కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపి బండి సంజయ్ కుమార్ చేసిన అభివృద్ధి శూన్యమని, కరీంనగర్ స్మార్ట్ సిటీ హోదాలో అభివృద్ధి అప్పటి ఎంపి తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ కృషితో సాధ్యమైందని బిఆర్ఎస్ తిమ్మాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సుధగోని సదయ్య గౌడ్ తెలిపారు. స్మార్ట్ సిటీ హోదా కల్పించి నేడు అన్ని విధాలుగా తెలంగాణ అభివృద్ధి అని చెప్పుకోవడం హాస్యాస్పదం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మీద బురదచల్లడానికి చూస్తుందని ఆరోపించారు. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కూడా చేతగాని ఎంపి అంకెల గారడీ సభలో నిధుల గురించి మాట్లాడడం సబబు కాదని అన్నారు. కేంద్రం 2021 - 2022 నూతన రైల్వే బడ్జెట్‌లో రూ. 1020 కోట్లు కేంద్రం రైల్వే లైన్లకు కేటాయిస్తే దాంట్లో కరీంనగర్ - నిజామాబాద్ రైల్వే నిర్మాణానికి వెయ్యి రూపాయలు కేటాయిస్తున్నట్లు కేంద్రం పేర్కొనడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వాల నిధులతోనే నియోజక వర్గాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. వాటిని కేంద్రం నిధులుగా ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని, పార్లమెంట్ పరిధిలో చేసిన హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.




## ఈనెల 20 న క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయండి

తిమ్మాపూర్, ప్రభాత వార్త: మండలంలోని అల్గునూర్‌లో లక్ష్మీనరసింహ గార్డెన్‌లో ఈనెల 20న నిర్వహించే క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని తహశీల్దార్లు, పాస్టర్లతో ఎమ్మెల్యే సన్నాహక సమావేశం నిర్వహించారు. క్రిస్టియన్ల సంక్షేమం కోసం సిఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తూ దుస్తుల పంపిణీతో పాటు విందు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ కొండంత అండగా నిలుస్తుందన్నారు. మానకొండూర్ నియోజకవర్గ స్థాయిలో ఈనెల 20న ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే దుస్తుల పంపిణీ విందు వేడుకలను క్రైస్తవ సోదర, సోదరీమణులు భారీ సంఖ్యలో తరలివచ్చి దయామయుడు ఏసు ప్రభు కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ సుడా చైర్మన్, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావుతో పాటు నియోజకవర్గంలోని తహశీల్దార్లు పాల్గొన్నారు.



## రైల్వే 28వ గేటు వద్ద అవస్థలు పడుతున్న ప్రయాణికులు

### -- పట్టించుకోని అధికారులు

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని పోత్కపల్లి లో రైల్వే 28వ గేటు నుండి దాటటానికి అవస్థలు పడుతున్న అధికారులు ప్రయాణికులను పట్టించుకోవడం లేదని ఆటో యూనియన్ నాయకులు రంగు ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... వారం రోజుల నుండి రైల్వే 29వ గేటు రిపేరు జరుగుతుండడంతో 28వ గేటు నుండే ప్రయాణికులు దాటున్నారు. రైల్వే కాంట్రాక్టర్ 28వ గేటుకు అడ్డంగా కంకర కుప్ప పోయడంతో అడ్డంగా ఉన్న కంకర కుప్ప మీది నుండి దాటాలంటే చాలా ఇబ్బంది జరగడమే కాకుండా లారీ కంకర కుప్పలో దిగబడితే లారీ డ్రైవర్‌ను రైల్వే సిబ్బంది కాంట్రాక్టర్ బెదిరిస్తున్నారు. లారీ డ్రైవర్ జెసిపి తెప్పించి దానితో లారీని బయటకు తీశారు. కాంట్రాక్టర్ చేసే పనులు నత్తనడకన సాగడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. వెంటనే రైల్వే అధికారులు పట్టించుకుని పనులు పూర్తి అయ్యేలా చూడాలని ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు.



## కొమిరలో కుష్టు వ్యాధి నివారణపై ఇంటింటి సర్వే

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండలంలోని కొమిర గ్రామంలో జాతీయ కుష్టు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. మన భారతదేశంలోని కుష్టు వ్యాధిని తరిమికొట్టడంలో భాగంగా ఎల్‌సిడిసి కార్యక్రమంను దేశంలో మొత్తం ప్రారంభించారు. ఈనెల 6 డిసెంబర్ 2022 నుండి 22.12.22 వరకు 14 రోజుల స్పెషల్ క్యాంపు ద్వారా ఇంటింటి సర్వే చేసి కుష్టు వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలో గుర్తించి వారికి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని అన్ని గ్రామాలలో కుష్టు వ్యాధిపై సర్వే చేసి కొత్త చికిత్సను పూర్తిగా ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తుందని డిప్యూటి ఫార్మసిస్టు అధికారి బి. దేవిసింగ్, పిహెచ్‌సి డాక్టర్ లావణ్య పాల్గొని ఆశ వర్కర్లకు కుష్టు వ్యాధి లక్షణాలపై చేస్తున్న సర్వేపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీంద్ర కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్, క్రిస్టియానో భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలి

### -- కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త: ప్రజలను భయపెడుతున్న ప్రజల ఆరోగ్యానికి హానికరమైన కోనోకార్పస్ (ఏడాకుల) చెట్లను జమ్మికుంట పట్టణంలోని డివైడర్ల మధ్యలో నాటిన చెట్లను వెంటనే తొలగించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ చెట్ల గాలి పీలిస్తే ధవాఖానుకు పోవుడేనని, వీటి బారిన పడి ప్రజలు తీవ్ర అనారోగ్యానికి శ్వాసకోస వ్యాధులకు గురి అవుతున్నారని తెలిపారు. జమ్మికుంట పట్టణ ప్రజలు మొక్కే కదా అని పెంచితే ప్రాణాలు అనంత వాయువులోకి కలిసిపోతాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే ఈ చెట్లను తొలగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



## కొండగట్టు ఆలయంలో మొదలైన ధనుర్మాస ఉత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశిస్తున్న సందర్భంగా నెల రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలోని శ్రీ అలివేలుమంగా సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం తో పాటు శ్రీ ఆండాలమ్మ వారికి ప్రత్యేక అలంకరణ జరిపిన అనంతరం ఆలయంలో పంచామృత అభిషేకాలను కూడా ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు.

## ట్రాన్స్ జెండర్‌ను పెళ్లి చేసుకున్న యువకుడు

### -- మూడుముళ్ళ బంధంతో ఒక్కటైన జంట

జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణానికి చెందిన ట్రాన్స్ జెండర్ దివ్య జగిత్యాలకు చెందిన యువకుడు హర్షద్ శుక్రవారం జమ్మికుంట పట్టణంలో మూడు ముళ్ళ బంధంతో ఒక్కటయ్యాయి. చూపులు కలిసాయి, మనసులు కలిశాయి. వారు కలిసి జీవనం సాగించా లనుకున్నారు. మూడుముళ్ళ బంధంతో ఏడడుగులు నడిచి నూతన జీవితంలోకి అడుగుపెట్టారు. ఇదేదో సాధారణ వ్యక్తులకు చెందిన వివాహమైతే అంత ప్రత్యేకత ఉండేది కాదు. ట్రాన్స్ జెండర్ ను వివాహం చేసుకున్న ఆ వ్యక్తి ఆమెకు బాసటగా నిలుస్తున్నాడని అనుకోవడం లేదు, కొత్త జీవితంలో కొంగొత్త ఆశలతో తన జీవిత భాగస్వామి అయిన ఆమె దిశా నిర్దేశించి చేసిన విధంగా ముందుకు సాగుతానని ప్రకటించాడు. వీణవంకకు చెందిన దివ్య కొంతకాలంగా జమ్మికుంట పట్టణంలో జీవనం కొనసాగిస్తుంది. గతంలో జగిత్యాలలో నివాసం ఉన్నప్పుడు ట్రాన్స్ జెండర్‌గా మారిపోగా అక్కడే పరిచయం అయిన హర్షద్ తనను పెళ్లి చేసుకుంటానని రెండు మూడు సార్లు ప్రపోజ్ చేశారు. అయితే మొదట్లో ఆమె నిరాకరించింది. ఎలాగైనా దివ్యను ఒప్పించేందుకు గురువారం జమ్మికుంటకు వచ్చిన హర్షద్ హర్షిత్‌గామారి ఆమెను ఒప్పించి ఆమె మెడలో మూడు మూళ్ళు వేశాడు. దివ్య సర్జరీ కూడా చేయించుకున్న తర్వాతే హర్షిత్ ప్రపోజల్ కు ఓకే చెప్పేసింది. కారు డ్రైవర్‌గా జీవనం కొనసాగిస్తున్న హర్షిత్ ఇక ముందు ద్వివ చెప్పినట్లుగా నడుచుకుంటానంటూ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్నానన్నాడు. వివాహ బంధంతో ఒక్కటైనా తాము ఆదర్శవంతమైన జీవితం గడుపుతామని దివ్య పేర్కొంది. శుక్రవారం జమ్మికుంటలో ఒక్కటైన నూతన జంట ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివారి ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజలు చేశారు.



## నిరుపేదలకు భరోసా సిఎం రిలీఫ్ ఫండ్ పథకం

### -- మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్

జమ్మికుంట, ప్రభాత వార్త: సిఎం రిలీఫ్ ఫండ్ పథకం నిరుపేద ప్రజలకు భరోసాగా నిలుస్తుందని 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్



పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన సయ్యద్ అఫ్జాల్ పాషాకి మంత్రి హరీష్ రావు, నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సహకారంతో సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 22,500 చెక్కును కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ.... బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అభివృద్ధి కోసం సిఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత పల్కపాటి మొండయ్య సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త: ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత పల్కపాటి మొండయ్య సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అవయవ, శరీర, నేత్ర దానలపై కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి, డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా యోగా గురూజీ సంపత్ పాల్గొని కుటుంబ సభ్యులు రామన్న, శంకరయ్య, రాజేశం, రమేష్, మోహన్‌లకు జ్ఞాపిక అందజేసి వారికి అభినందనలు తెలిపారు.

# మొక్కల సంరక్షణతోనే భావితరాలకు ఆరోగ్యమైన వాతావరణం

### ... కుమ్రం భీం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

మొక్కలు సంరక్షించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన అందించవచ్చని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం, సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ, క్రీడా మైదానంను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణకు హరితహారం, పల్లె ప్రగతి కార్యక్రమంలో బృహత్ పల్లె ప్రకృతి వనాల ద్వారా మొక్కలను సంరక్షించి ప్రజలకు స్వచ్ఛమైన సహజవాయువు అందించడం జరుగుతుందని, వాతావరణ సమతుల్యత జరుగుతుందన్నారు. మొక్కల సంరక్షణకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, బృహత్ పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు సకాలంలో నీటిని అందించి సంరక్షించాలని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశ్రీలించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా సేకరిస్తున్న తడి,పొడి చెత్తలను సక్రమంగా వినియోగించి సెగ్రిగేషన్ షెడ్లు కంపోస్ట్ తయారు చేసి మొక్కల ఎదుగుదలకు వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ, చింతగూడ సర్పంచ్ ఆత్రం సంజీవ్, పంచాయత ఈకార్యదర్శి హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.



# జ్యోతిబాపులే, సావిత్రిబాయి విగ్రహాల ప్రతిష్టాపనకు భూమిపూజ

వాంకిడి,ప్రభాతవార్త :

వాంకిడి మండలంలోని ఇంధాని గ్రామంలో మహోన్నత వ్యక్తుల విగ్రహాల ప్రతిష్టాపన కోసం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్‌కుమార్ మాట్లాడుతూ భారతీయ సామాజిక కార్యకర్త ,రచయిత, నైతికత మానవతావాది ఆర్యన్ దండయాత్ర సిద్ధాంతానికి స్వంత సంస్కరణ ప్రతిపాదించిన మహోన్నత వాది భారత దేశంలో మొట్ట మొదటి సారిగా బాలికల పాఠశాల స్థాపించి బడుగు వర్గాల ప్రజల దేవుడు మహాత్మాజ్యోతిబాపులే అని అన్నారు. భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకురాలు కుల మత మేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని, విద్యాభివృద్ధికి ఎంతో కృషిచేసిన తొలి మహిళా ఉద్యమకారిణి మహాత్మా సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఇన్నాళ్లుగా సహకరిస్తున్న గ్రామ పెద్దలకు, యువజన సంఘాలకు అన్ని వర్గాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మడావి దినేష్, ఉప సర్పంచ్ నగోసే రమేష్, యువజన సంఘం నాయకులు శ్రీకాంత్, గుర్నులె మారుతి, గ్రామ పటేల్ నగోసే హన్మంతు, గ్రామ పెద్దలు నగోసే ఇస్తారి, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# హక్కుల రక్షణకు కలిసి పోరాడాలి

### ... జిల్లా అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్

కెరమెరి,ప్రభాతవార్త :

ప్రజాస్వామిక దేశంలో పోరాడి సాధించుకున్న హక్కులను ప్రస్తుతం కోల్పోయే పరిస్థితి వచ్చిందని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సుజాయిత్ ఖాన్ అన్నారు. శుక్రవారం కెరమెరి మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాఉడతూ ఈనెల 17,18వ తేదీల్లో మావన హక్కుల వేదిక తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వమాసభలు నిజామాబాద్‌లో జరుగనున్నాయని ఆ సమావేశాలను విజయవంతం చేయాలన్నారు. దేశంలో హక్కులు హరించబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతుకలను సంకెళ్లుఈ వేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తు కార్మిక చట్టాలను మారుస్తున్నారని పేర్కొన్నారు. మానవ హక్కుల వేదిక సమావేశాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీఓఎస్ స్టేట్ కో ఆర్డినేటర్ అడా వెంకటేష్, కెరమెరి మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖుతుబొద్దీన్, ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అడా గౌతమి, ఏఎండబ్ల్యూ స్టేట్ మోబిలైజర్ హెచ్‌కె ప్రశాంత్, విలాస్, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థులు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి క్లాస్ కంట్రీ పోటీల్లో ఆసిఫాబాద్‌కు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు డిటిడిఓ మణెమ్మ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని డిటిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అభినందనలు తెలిపారు. డిటిడిఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అభినందనలు తెలిపారు. డిటిడిఓ మాట్లాడుతూ ఆసిఫాబాద్ పీఎంహెచ్ గర్ల్స్ హాస్టల్‌కు చెందిన ఇద్దరు క్రీడాకారులు కవిత 2 కిలో మీటర్ల పరుగులో ద్వితీయ స్థానం, రోజా 4.కి.మీ పరుగులో ద్వితీయ స్థానం సాధించి ఈనెల 18న మహబూబాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి క్లాస్ కంట్రీ పోటీలో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభక కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీసిడిఓ శకుంతల, ఏసీఎంఓ ఉద్ధవ్, జిల్లా గిరిజన క్రీడల అధికారి మధుసూదన్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు బండ మీనారెడ్డి, హెచ్‌డబ్ల్యూ అశోక్, శిక్షకుడు విద్యాసాగర్ పాల్గొన్నారు.



# పురుగుల మందుతాగి యువకుడు మృతి

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రానికి చెందిన నికాడి విజయ్(24) అనే యువకుడు శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగి మృతిచెందాడు. బైక్ కొనిఇవ్వమని తల్లిదండ్రులను కోరగా కొనివ్వనందుకు మనస్థాపం చెంది గురువారం రాత్రి పురుగుల మందు సేవించగా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు మృతుడి తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. తల్లిదండ్రులకు ఒక్కనొక కొడుకు మృతిచెందడంతో కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగింది. తోటి మిత్రులు, స్నేహితులు అతని మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.



## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# ఉపాధిహామీ పనుల పరిశీలన

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనులను డీఆర్‌డిఓ సురేందర్ పరిశీలించారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని మోతుగూడ గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ పథకంలో భాగంగా నూతన



వ్యవసాయ బావి తవ్వకపు పనిని పరిశీలించారు. ఈ బావిలో రెండు మీటర్ల లోతులో నీరు పడడంతో సదరు రైతు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఈ రైతు పొలంలో వరద కట్టను నిర్మించి రబీ కాలంలోనే నీటిని వ్యవసాయానికి అనుగునంగా చేసి రైతుకి ఇవ్వాలని, దానికి అనుగుణంగా ఎస్టీమేషన్ కాపిని తయారు చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆసిఫాబాద్ శివారులో చేపడుతున్న సర్క్యులేషన్ ట్యాంక్ పనిని పరిశీలించి భూగర్భ జల పెరుగుదల పనులను చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మోతుగూడ సర్పంచ్,ఏపీఓ చంద్రశేఖర్, ఈసీ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

నేటి బాలలే రేపటి పౌరులని, బాల్యంలోనే చదువుపై దృష్టిసారిస్తే జీవితంలో అనుకున్నది సాధించవచ్చని విజ్ఞాన్ సొసైటి జిల్లా కోఆర్డినేటర్



నాగేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అనాథ ఆశ్రమం విద్యార్థులకు విజ్ఞాన్ సోషన్ ఆక్టివిటీస్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనాథాశ్రమం విద్యార్థులు ఉన్నత విద్యని అభ్యసించి జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బుక్కులు,పెన్నులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో అనాథాశ్రమం నిర్వాహకులు శ్రీనివాస్, విజ్ఞాన్ సొసైటి సభ్యులు గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

ఆదర్శ పాఠశాల వసతి గృహ విద్యార్థులకు జిల్లా ఎస్పీ సురేష్‌కుమార్ దుప్పట్లు పంపిణి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల వసతి గృహంను వసుధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు ఏకాగ్రతతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లాలో చలి తీవ్రంగా ఉన్న నేపథ్యంలో వసతి గృమ విద్యార్థులకు 100 దుప్పట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, పాఠశాల ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్, పోలీలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

## ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత కేంద్రాల నిర్వహణకు సహకరిస్తాం

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ప్రత్యేక అవసరాలు కలిగిన భవిత కేంద్రాల నిర్వహణకు సహకరిస్తామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం డైట్ శిక్షణ కేంద్రంలోని ప్రత్యేక అవసరాల కలిగిన భవిత కేంద్రంలో హ్యాండీ క్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సంస్థ ద్వారా పుస్తకాలు, టిఫిన్ బాక్స్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిత కేంద్రంలోని పిల్లల విద్యాభ్యాసానికి అదనపు క్లాసులు, టీచర్ల నియామకమునకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు. భవిత కేంద్రంలోని పిల్లల విద్యాబుద్ధులు తిలకించామని, వారిలో నైపుణ్యత ఉందన్నారు. అదేవిధంగా అవసరమైన ఉపాధ్యాయుల నియామకం, అదనపు గదుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో నృత్య ప్రదర్శనలు, చైతన్య ప్రసంగం, ఏకపాత్రాభినయంలపై కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ కిరణ్‌కుమార్, సంస్థ ప్రతినిధులు, టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

అన్ని మతాలు కోరేది ఐక్యమత్యమేనని ప్రతి మతం అందించే శాంతి సందేశాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, స్ఫూర్తిని పొందుతూ వారికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ పండుగలకు చీరు కానుకలను అందిస్తూ వారిని ప్రోత్సహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. మొదట క్రైస్తవ సోదరులందరికీ రానున్న క్రిస్మస్ పండగ నేపథ్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కోజా కాలనీలో గల మోరియా చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ గిఫ్ట్ కానుకలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇలాంటి శాంతి సందేశాలను ఆచరిస్తూ పరిపక్వం పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీఓ పీడీ కిషన్ కుమార్, మైనార్టీ అధికారి కృష్ణవేణి, కమిషనర్ శైలజ, కౌన్సిలర్ మీషు, చర్చ నిర్వాహకులు ప్రెసిడెంట్ రాకేష్, ప్రసన్నకుమార్ సంజీవ్, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎనిమిదవ రోజు ప్రశాంతంగా పోలీసు శారీరక దేహదారుఢ్య పరీక్షలు

### - జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో గత ఎనిమిది రోజులుగా పోలీసు కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు సంబంధించిన రెండ ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న పోలీసు శారీరక దేహదారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 1285 అభ్యర్థులకు గాను 1131 అభ్యర్థులు హాజరై 558 మంది అభ్యర్థులు అన్ని పరీక్షలకు ఉత్తీర్ణత పొంది చివరి రాత పరీక్షకు అర్హత సాధించారు. 154 అభ్యర్థులు శుక్రవారం పరీక్షకు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సి సమయ్ జాన్ రావు, డీఎస్పీలు ఉమేందర్, ఎన్ఎస్‌వి వెంకటేశ్వరరావు, ఎస్ ఉపేందర్, సీహెచ్ నగేందర్, ఐ జీవన్‌రెడ్డి, ఎస్ సుందర్‌రావు, పోలీసు కార్యాలయం ఏవోయూనూస్ అలీ, సూపరింటెండెంట్లు జోసెఫిన్, ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఒక్కరూ తప్పిపోకుండా పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

అర్హతగల ఏ ఒక్కరూ తప్పిపోకుండా పేరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని ఓటరు జాబితా పరిశీలకులు ఈ శ్రీధర్ అన్నారు.



శుక్రవారం బేల తహసీల్దార్ కార్యాలయంలో ఏఈఆర్ఓ, బూత్ స్థాయి అధికారులు, సూపర్‌వైజర్లు చేపట్టిన ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ఫారాలు, నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా ఆధారంగా ఓటరు నిష్పత్తి ఉండాలని, కనీసం70శాతం మంది ఓటరుగా నమోదు అయి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. నటరాజ్, బోథ్ ఈఆర్ఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ దేవాలయం నవగ్రహాల విగ్రహ ప్రతిష్టాపన

ఉట్నూర్, ప్రభాతవార్త:


మండలంలోని లక్కారం గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నవగ్రహాల విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. లక్కారంలోని వాసవి మాత భవనం నుంచి విగ్రహాలను ఊరేగింపుగా శోభాయాత్రగా తీసుకొచ్చి దేవాలయంలో పండితుల వేదమంత్రాలతో విగ్రహాలకు పూజ కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వెడుమ లక్ష్మణ్, సత్తన్న, హరిపెల్లి రాము, ఆత్రం నాగు, తుడసం సుంగు, గొల్లపల్లి శ్రీనివాస్, మారపాక రాజన్న, కాల్వ సత్తన్న తొగరి రఘు, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి ప్రత్యేక పూజ చేశారు.



## వినతి పత్రం అందజేత

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని కోరుతూ శుక్రవారం జిల్లా అధ్యక్షులు జక్కుల నారాయణ ఎమ్మార్వో పవన్‌చంద్రకు విని పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వికలాంగులైన మమ్మల్ని ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి కొంత మేలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎస్.లత, జిల్లా ప్రధాన కార్యదర్శి, పాల్గొన్నారు.



## టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఈనెల 18న ఆదిలాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద నిర్వహించే



టీఎస్‌యూటీఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు ఏ స్వామి పిలుపునిచ్చారు. తలమడుగు మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల ఝరి పూనగూడలో మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జోగురామన్న హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో పూనగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌దాస్, టీఎస్‌యూటీఎఫ్ తలమడుగు మండల అధ్యక్షుడు కె. నాగేశ్వర్, ఉపాధ్యక్షులు ఎస్ చిన్నయ్య, కె. ఆనందరావు, కిషన్‌నాయక్, పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకు తన వంతు సేవ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

తలమడుగు మండలంలోని ఖోడద్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుకున్న ఏ ప్రమోద్ శుక్రవారం పాఠశాలకు 15వేల రూపాయల



విలువగల బీరువాను పాఠశాలకు అందజేసి ఉదారత చాటుకున్నారు. చిన్నప్పుడు ఇదే పాఠశాలలో చదువుకొని ఇప్పుడు మన్నూర్ గ్రామంలోని పాఠశాలలో ఉపాధ్యాయునిగా బోధిస్తున్నారని, చదువుకున్న పాఠశాలను కనిపెంచిన అమ్మానాన్నను ఎప్పటికీ మర్చిపోవద్దని ప్రమోద్ అన్నారు. అనంతరం ప్రమోద్‌ను స్థానిక సర్పంచ్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాకే ఆనంద్‌రావు, ప్రధానోపాధ్యాయులు సంతోష్, కృష్ణకుమార్, మమత, నారాయణరెడ్డి, సుకుమార్ పెట్కులే విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన జాదవ్ నేహ

ఉట్నూర్, ప్రభాతవార్త:

పుట్లూరు మండల లింగోజి తాండ గ్రామానికి చెందిన జాదా మధుసూదన్ కుమారెత్త జాదో నేహ ఇటీవలే ఎంబీబీఎస్ పోటీ పరీక్షలో ఉత్తర్ణత సాధించింది. శుక్రవారం ఆమెను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీర శ్యాం నాయక్ శాలువాతో ఘన సన్మానించారు.



## రసాయనిక ప్రమాదాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### .. జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

పరిశ్రమలలో రసాయనిక ప్రమాదాల సమయంలో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ పటాలం బృందం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీయం క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మాక్‌డ్రిల్ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, ఎన్‌డీఆర్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామోదర్‌సింగ్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమ ప్రాంతంలో రసాయన ప్రమాదం జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని నియమించి సేవలు అందిస్తుందని, గతంలో సైతం వరదల సమయంలో ఈ బృందం సభ్యులు అందించిన సేవలు అభినందనీమని అన్నారు. అనంతరం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం సభ్యులు సిర్పూర్ పేపర్ మిల్లులో ఆకస్మికంగా ప్రమాదం జరిగినప్పుడు ఆ ప్రాంతంలోని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శన నిర్వహించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్ ఎన్‌స్పెక్టర్ మీనా, ఎస్పీయం మిల్లు రక్షణ శాఖ సిబ్బందికి మిల్లులో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ గౌతమ్, ఎస్పీయం జీఎం గిరి, మున్సిపల్ కమీషనర్ అంజయ్య, తహసీల్దార్ ప్రమోద్‌కుమార్, పట్టణ ఎస్‌హెచ్‌ఓ రవీందర్, పోలీసు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ శుక్రవారం సందర్శించారు. కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు బోధించి వారి సందేహాలను నివృత్తి చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోదిస్తూ వారి పఠన సామర్థ్యం పెరిగే విధంగా అధ్యాపకులు కృషిచేయాలని తెలిపారు. చదువుతో పాటు సమాజం గురించి తెలుసుకునే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని, క్రీడా,ఇతర రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనర్సింహం, అధ్యాపకులు, వివిధశాఖల అధికారులు ఉన్నారు.



## కొలండి భీమయ్యక్ దేవుని దర్శించుకున్న ఎంపిపి పెందూర్ మోతిరాం

*కెరమెరి,ప్రభాతవార్త :*

కెరమెరి మండలంలోని పిట్టేగూడ గ్రామం టేకంవశం వారి పెద్దదేవుని శుక్రవారం ఎంపిపి దర్శించుకున్నారు. అంతకు ముందు ఎంపిపి సాధారంగా స్వాగతించారు. అనంతరం పూజలు చేసి వారి వినతిపత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిపిని ఆలయ అభివృద్ధికి పాటు పడాలని షెడ్డు నిర్మాణానికి కృషిచేయాలని కొరకు ఎంపిపి సానుకూలంగా స్పందిస్తూ ఆలయ అభివృద్ధి, షెడ్డు నిర్మాణానికి కృషిచేస్తానని ఎంపిపి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు, ఆచరించాలని, భవిష్యత్ తరాలకు అందేవిధంగా ప్రతీ ఒక్కరు పాటు పడాలని, తమ పిల్లలను చదువుకునేలా మీరందరూ పిల్లలను బడికి పంపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడావి రఘు, గ్రామ పటేల్, టేకం కొండు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీలు ముఖ్య అతిథులుగా పాల్గొని, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల, దివ్యాంగుల వారోత్సవాల సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, స్వయం సహాయ సంఘాలలో దివ్యాంగులకఉ అందుతున్న సేవలు, ప్రభుత్వం నుంచఇ వచ్చే రాయితీలు సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. మానసిక వికలాంగులకు ఫిజయోథెరపీ, దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయుటకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ నిర్వహించాలన్నారు. నడవలేని స్థితిలో ఉన్నవారికి ఫిజియోథెరపీ వైద్యం అందించడంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించి సేవలందించాలని అన్నారు. దివ్యాంగులకు రిట్రో ఫిట్టెడ్ మోటారు వెహికల్స్ 19, 75 శాతం కంటే ఎక్కువ అంగవైకలనయం కలవారికి ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు 19 మందికి మొత్తం 1900000 లతో మోటారు వెహికిల్స్, బ్యాటరీ వీల్ చైర్స్ 14, 58 వేల రూపాయల చొప్పున 14 మందకి మొత్తం 8 లక్షల 12 వేలతో బ్యాటరీ వీల్ చైర్స్, లాప్‌టాప్‌లు, తదితర వాటిని దివ్యాంగులకు అందజేశారు. అలాగే అంధత్వం కలవారికి మైనస్ 75 శాతం కంటే ఎక్కువ ఉన్నవారికి ఒక్కొక్కరికి 12600 రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు హేమంత్ బోర్కడే, పి.రాం బాబు, మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్, గ్రంథాలయ చైర్మెన్ రాజేంధర్, ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన బీజేపీ నేత బోస్లే మోహన్‌రావు పటేల్

*ముధోల్, ప్రభాతవార్త :*

ముధోల్ నియోజకవర్గం భైంసా మండలం కుంసర గ్రామానికి చెందిన లోగం గణపతి కుమారుడు లోగం ఆకాష్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వారి కుటుంబాన్ని ముధోల్ నియోజకవర్గ బీజేపీ నేత బోస్లే మోహన్‌రావు పటేల్ శుక్రవారం పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని హామీనిచ్చారు. ఆయనవెంట మాజీ ఎంపిపి జె.సుభాష్, రవి, అమృత్, సంతు సాయినాథ్, భూమన్న, గంగారాం, తదితరులు కలిసి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే భైంసా పట్టణంలోని బట్టిగల్లికి చెందిన బోసి లక్ష్మణ్ (టీచర్) ఇటీవలే అస్వస్థతకు గురయ్యారు. వారి కుటుంబాన్ని కూడా బోస్లే మోహన్‌రావు పటేల్ పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఆయనవెంట ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ కపిల్, సోలంకి రవి, తదితరులు కలిసి పరామర్శించారు.



# మంచిర్యాల వార్త

## నూతన పిండిగిర్నిని ప్రారంభించిన ఎల్‌డీఎం కోవ హన్మంత్‌రావు

*వాంకిడి ,ప్రభాతవార్త :*

వాంకిడి మండలంలోని కనర్‌గాం గ్రామంలో జాడి సునితకు (పీఎంఎఫ్‌ఎంఈ) ప్రధానమంత్రి ఫార్మలేజేషన్ మైక్రోఫుడ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం కింద మంజూరైన పిడిగిర్నిలను ఎల్‌డీఎం కోవ హన్మంత్‌రావు ప్రారంభించారు. ఇట్టి పథకం కింద 2.10 లక్షల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో 35శాతం సబ్సిడి, 10శాతం సభ్యుల వాటా, మిగతా డబ్బులు రుణం కింద మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంపి అన్నాజి, ఏపీఎం మహేష్, సీసీలు భీంరావు, డీఆర్‌పీ శివసాయి, విఠల్, వేణుగోపాల్,శ్యామ్‌రావు, సుందర్,సవిత, సునిత,శ్రీదేవి,వీఏలు, మహిళా సభ్యులు,పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శించిన జడ్పీ చైర్మన్

*ఉట్నూర్,ప్రభాతవార్త:*

ఉట్నూర్ ఎక్స్‌రోడ్‌లోని శివాజీ 13వ రోజుల క్రితం స్వర్గస్తులయ్యారు. వారి పెద్దకర్మ శుక్రవారం స్వగృహం ఎక్స్‌రోడ్ ఉట్నూర్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరై నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో జడ్పీ చైర్మన్‌తో పాటు జాదవ్ నాందేవ్ నాయక్, బానోతు రామారావు, శివాజీ, తాతే రావు, బాదురావు, జాదవ్ వినోద్ పాల్గొన్నారు.



## తెర్వి కార్యక్రమానికి హాజరైన శ్యామ్ నాయక్

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

పుట్లూరు మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన టీఆర్‌ఎస్ కార్యకర్త గణేష్ కూతురు రాథోడ్ ఉర్మిళ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం తేరివి కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షుడు అజ్మీర శ్యామ్ నాయక్ హాజరై ఉర్మిల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం చేశారు. వారి వెంట ఉట్నూర్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# రైతులు ఆయిల్‌ఫాం మొక్కల పెంపకంపై దృష్టిసారించాలి

### ఉద్యానవన అధికారి శాంతిప్రియ

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

రైతులు ఆల్‌ఫాం మొక్కల పెంపకంపై దృష్టిసారించాలని ఉద్యానవన అధికారిణి శాంతిప్రియ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని జగన్నాథ్‌పూర్ గ్రామంలో యాదగిరి రాజన్న చేనులో ఆయిల్‌ఫాం మొక్కలను నాటారు. రైతులకు మొక్కలు నాటే విధానం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు, సూక్ష్మసేద్యం పరికాలను ప్రభుత్వం రాయితీపై ఇస్తుందని అన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని రైతులు ఆయిల్‌ఫాం మొక్కల పెంపకంపై దృూష్టిసారిచాలని సూచించారు. ప్రభుత్వం 90శాతం సబ్సీడిపై డ్రిఫ్ ఇరిగేషన్ ఇస్తుందని, ఒక్క కుటుంబానికి 12.5 ఎకరాల వరకు డ్రిప్ సబ్సిడి ఇస్తుందన్నారు. ఒక్కో



ఎకరానికి 57 ఆయిల్ ఫామ్ మొక్కలు పడతాయని, ఒక్క మొక్క ధర రూ. 193 కాగా సబ్సీడి కింద రైతు రూ. 20 చెల్లిస్తే సరిపొందని , పత్తి రైతు 50 ఎకరాల వరక ఆయిల్ ఫాం పంటను సాగుచేసుకోవవచ్చని అన్నారు. ప్రతీ సంవత్సరం ఎరువుల, అంతర పంటకు ఖర్చులకు గాను ఎకరాకు రూ. 4200 రైతుకు ఇస్తుంనది ఇలా 4 సంవత్సరాలకు గాను రూ. 16800 రైతుకు ఇస్తుందన్నారు. ఆయిల్ ఫాం పంటకు నీరు లభ్యత బోరు లేదా బావి ఉండాలని, వరి పంట ఒక ఎకరం సాగు చేసే బదులు ఆయిల్ ఫాం పంటను 3 నుండి 4 ఎకరాలు సాగు చేయవచ్చని తెలిపారు. ఆయిల్ ఫాం పంటకు కోతుల నుండి, అడవి పందుల నుండి, పక్షుల నుండి ఎలాంటి బెడద ఉండదని, ప్రతీ మొక్కకి మొక్కకి, సాలుకి సాలుకి 9 మీటర్ల దూరంలో నాటుకోవాలన్నారు. ఆయిల్ ఫాం మొక్క నాటిన 4 సంవత్సరాల నుండి దిగుబడి వస్తుందని, ఆయిల్‌ఫాం నాటిని 4 సంవత్సరాల వరకు అంతర పంటలు కూడా సాగు చేసుకుని ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఈ రాజశేఖర్, ఎంపిటిసి శ్యామ్‌రావు, సర్పంచ్ రవి, ఏఈఓ యువరాణి, రైతులు సంపత్, అంకయ్య, పాల్గొన్నారు.

# సమీకృత కలెక్టరేట్ సముదాయాన్ని గడువులోగా ప్రారంభానికి సిద్ధం చేయాలి

### - రెండు పడకగదుల నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలి
### - మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం నిర్మాణం పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మినీ జిల్లా పాలనాధికారఇ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో ఆర్అండ్‌బి, ఈఈపిఆర్, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం పనులను రోడ్లు, విద్యుత్, భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని, రోడ్డు విస్తరణకు 28 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని అన్నారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు ఒకేచోట అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాలను నిర్మించడం జరుగుతుందని, ఆ దిశగా సంబంధిత శాఖ అధికారులు గుత్తేదారులతో సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా పరిధిలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో విద్యుత్ కనెక్షన్‌లు అందించాలని, అవసరమైన చోట విద్యుత్ ట్రాన్స్‌ఫార్లు ఏర్పాటు చేయాలని, మిషన్ భగీరథ



పథకం ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన నల్లనీళ్ల అందించే దిశగా సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదర్శనగర్ రోడ్డు పనులు, విద్యుత్ పోల్స్ ఏర్పాటు పనులు పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డిఆర్ఓ ఇంచార్జి లోకేష్, ఆర్డీవో ఇంచార్జి స్రవంతి, సంబంధితశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీకి కొమ్ముకాస్తున్న తెరాసాను గద్దె దించాలి

### - ముధోల్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ముధోల్ పట్టణ సమీపంలో ఏర్పాటుచేసిన ముధోల్ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావవేశానికి ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర నాయకులు బోస్లే మోహన్‌రావు పటేల్ హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. తాను పరోక్ష రాజకీయాల్లో గత 30 సంవత్సరాల నుంచి ఉన్నానని, ఏనాడఉ కూడా ఏ పదవి ఆశించలేదని, కానీ ఇప్పుడు నడుస్తున్న దొరల రాజ్యంలో కొట్లాడి తెచ్చుకున్న మన తెలంగాణ రాష్ట్రంలో అవినీతి, దోపిడి, నియంతృత్వ పాలనను చూడలేక, మరీ ముఖ్యంగా ఎమ్మెల్యే ఒక వర్గానికి కొమ్ము కాస్తుండడంతో ఆయన అండదండలతో ఎంఐఎం గుండాలు మన హిందూ అక్కా చెల్లెల్లపైన, అన్నదమ్ములపైన దాడి చేస్తుంటే వారికి అండగా నిలిచానని, అందరి కోరిక మేరకు ప్రత్యక్ష రాజకీ యాలలోకి రావాలని నిర్ణయించు కున్నానని తెలిపారు. కుల, మత, లింగ బేదం లేకఉండా ఈ దశాన్ని అభివృద్ధివైపు నడిపించే సమర్థవంతమైన పార్టీ బీజేపి అని నమ్మి, కేంద్ర, ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలకు ఆకర్షితుడై బీజేపీ కార్యకర్తల పిలుపు నివ్వడంతో బీజేపీ పార్టీలో చేరానని అన్నారు. పార్టీలో చేరినప్పటి నుంచి పార్టీకి కట్టుబడి పార్టీ చెప్పిందే శిరసావహించి పనిచేస్తున్నానన్నారు. ఇక్కడ కూర్చున్నవారందరూ నా కుటుంబ సభ్యులేనని, మనం అందరం ఒకటే దీక్ష తీసుకోఆలని, దీక్ష అంటే అయ్యప్ప దీక్షనో, దేవి దీక్షనో, శివమాలో కాదు రాజకీయ దీక్ష తీసుకోవాలని అన్నారు. దేవుని దీక్ష తీసుకుంటే ఎంత కఠిన నియమాలు ఉంటాయో అలాగే ఉండాలని, రాబోయే ఎన్నికల్లో ఈ ముధోల్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేసి ఎంఐఎం తొత్తులుగా ఉన్న తెరాసా ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు మనమందరం కష్టపడి పనిచెయ్యాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మనం ఎంత కష్టపడి జనాల కోసం, జనాలలో ఉండి కష్టపడి టికెట్ మనదే విజయం కూడా మనదే అని నా కోసం కష్టపడుతున్న ప్రతీ కార్యకర్త, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, మీకు ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటానని మీ అందరి సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ముధోల్, భైంసా పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# గెల్లు శ్రీనివాస్ యాదవ్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో ఇటీవల వివాహం జరిగిన కొండపాక తిరుపతి కుమార్తె ఉష శ్రీ - అభినవ్‌లను బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మెటి సమ్మిరెడ్డి, స్థానిక జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్, టిఆర్ఎస్వీ నాయకులు ఆవుల తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# విభాగ్‌స్థాయి ఖేల్‌కూద్ పోటీలకు ముధోల్ శిశుమందిర్ విద్యార్థులు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల విద్యార్థులు భైంసా కిసాన్ గల్లిలోని శిశుమందిర్ పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి ఖేల్‌కూద్ (ఆటల పోటీలు)లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచి విభాగ్ ఖేల్‌కూద్‌కు ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారాథి రాజు తెలిపారు. సాయిచరణ్, రిషి, సౌజన్య, నిచిత, తిరుపతి, అన్విత, వినీత్, నందకిశోర్‌లు ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరు ఈనెల 24,25వ తేదిలలో ఆదిలాబాద్‌లో జరిగే ఖేల్‌కూద్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. గెలుపొందిన వారికి పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, ఆచార్యులు అభినందించారు.

# పిట్టల ఎల్లయ్యపల్లిలో గ్రామసభ

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని పెన్షన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన కార్డ్స్‌ను సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... తెలంగాణ సిఎం కేసీఆర్ రాష్ట్రంలో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన్నారు అని, అందులో ఒకటైన పింఛన్ లబ్ధిదారులకు 2వేల పింఛన్ మంజూరు చేసి వారికి అండగా నిలిచారు. ప్రజలంతా కేసీఆర్ వైపే ఉండాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్, వార్డు మెంబర్లు యాదగిరి స్వామి, కుమారస్వామి, యాదగిరి, రంజీత్ కుమార్, ఏఈవో సతీష్, ఆశా వర్కర్ సరోజ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవయవదానానికి అంగీకరించిన రాపల్లి రవళి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో తన జన్మదినం సందర్భంగా రాపల్లి రవళి తండ్రి శ్రీనివాస్ తల్లి సుమలత సమక్షంలో అవయవదానానికి అంగీకరిస్తూ అంగీకార పత్రంపై సంతకం చేసిన రవళి సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నేత్ర అవయవ దానాలు చేస్తూ ఎంతో మంది స్ఫూర్తిగా నిలుస్తున్నారని, వారి ప్రేరణతో నేనే ఈ నిర్ణయం తీసుకున్నానని రవళి అన్నారు. జన్మదినం సందర్భంగా సమాజహితాన్ని కోరి అవయవదానానికి ముందుకు వచ్చిన ఆమెకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ భీష్మాచారి చారి అభినందనలు తెలిపి కొనియాడారు. ఆమెకు ప్రశంసపత్రం, ఐడి కార్డు అందజేశారు.

# ప్రజారోగ్యం పట్ల జాగ్రత్తలు వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజారోగ్యం పట్ల జాగ్రత్తలు వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ వైద్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో వైద్య అధికారులతో జిల్లాలో అందిస్తున్న వైద్య సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహిస్తూ మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని వైద్య పరికరాలు, సౌకర్యాలు కల్పించడంతో జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై అంశాల వారీగా సమీక్షించారు. అనీమియాపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షల ద్వారా టిబిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని చెప్పారు. ఎన్‌సిడి కిట్స్‌ను అందరికీ పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పకడ్బందీగా ఆరోగ్య సేవలుండాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిఐఓ డాక్టర్ కృపాభాయి, ఎన్‌టిఈపిపీవో డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, పిఓ డాక్టర్ ఆర్.రాజమౌళి, పెద్దపల్లి ఆసుపత్రి సూపరింటెండెంట్‌లు కె.శ్రీధర్, రామగుండం వైద్య ఆసుపత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డిఎంఓ రవి సింగ్, మంథని, సుల్తానాబాద్ సూపరింటెండెంట్‌లు తదితరులున్నారు.

# కేసీఆర్ మెప్పుకోసమే బిజెపిపై అర్ధరహిత విమర్శలు

మొదటి పేజీ తరువాయి...



**కరీంనగర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మెప్పు పొందెందుకే, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మతిభ్రమించి, అవగాహన రాహిత్యంతో విమర్శలు, ఆరోపణలు చేస్తున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు.శుక్రవారం కరీంనగర్‌లోని పార్లమెంట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభ విజయవంతం చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు, కష్టపడి పని చేసిన బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కరీంనగర్ పర్యటన సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు వాళ్ల ఉనికి కోసమే అడ్డుకునే ప్రయత్నం చేశారని విమర్శించారు. కేసిఆర్ ప్రభుత్వ కనుసనల్లోనే కాంగ్రెస్ నడుచుకుంటుందని ఆయన ఆరోపించారు.ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన సందర్భంగా బిజెపి శ్రేణులను ముందస్తుగా అరెస్టు చేసి నిర్బంధిస్తారు అని అన్నారు.కానీ బిఆర్ఎస్,కాంగ్రెస్ శ్రేణులను ముందస్తు అరెస్టు చేయకుండా జేపీ నడ్డా పర్యటనకు ఆటంకం కలిగించారని ఆరోపించారు.నగర మేయర్ సునీల్ రావుకు రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ నగర అభివృద్ధిపై ఉంటే బాగుంటుందనీ హితవు పలికారు.బిజెపి సభకు కుర్చీలు,టెంట్ల గురించి మెటీరియల్ సప్లై చేసిన వ్యాపారస్తునిలా సంఖ్యతో సహా చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు.కరీంనగర్ గడ్డ బిజెపి అడ్డ అని గతంలో జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లోనే నిరూపించారని అన్నారు.మేయర్ సునీల్ రావు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ,కేసిఆర్ మెప్పు పొందడానికి,బానిసల్ల మారి అవగాహన రాహిత్యంలో పనకిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు.కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి కోసం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు.ఆ దిశలోనే 4600 కోట్లతో నేషనల్ హైవేను సాధించారని,గ్రామాల్లో అంతర్గత రోడ్లు రహదారుల కోసం,రెండు వరుసల రహదారుల కోసం, తగిన నిధులు కేటాయించి అభివృద్ధి చేయిస్తున్నారు. విద్యా,వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టారని,ప్రజల ఆరోగ్య భద్రత కోసం పెద్దపీట వేసి తన వంతుకృషి చేశారని పేర్కొన్నారు.సొంత ఖర్చులతో వైద్య పరికరాలు అందించారని,వికలాంగుల కోసం అవసరమైన పరికరాలు సమకూర్చారని తెలిపారు.కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రైల్వే వ్యవస్థ అభివృద్ధి కోసం,నూతన రైలు మార్గాల కోసం,తీగలగుట్టపల్లి ప్రాంతంలో ఆర్ఓబి ఏర్పాటు కోసం కృషి చేసి తగిన నిధులు కేటాయించెలా చేశారని తెలిపారు.కేసిఆర్ ప్రభుత్వానికి ఏటిఎంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వమనడం,దీనిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. బిఆర్ఎస్ నాయకులకు కేసిఆర్ దగ్గర మాట్లాడే దమ్ము,ధైర్యం ఉంటే,కరీంనగర్ అభివృద్ధి కోసం కొట్లాడి సాధించుకోవాలని సూచించారు.కిసాన్ నినాదంతో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని రైతులకు ఎలాంటి మేలు చేసిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ ఎన్నికల హామీ అమలు చేయనోళ్లు రైతుల కోసం పనిచేస్తామంటే ఎవరు నమ్ముతారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో,దేశంలో బిఆర్ఎస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని,రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు విఆర్ఎస్ ఖాయమని జోష్యం చెప్పారు.బిజెపి ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభ సక్సెస్ చూసి ఓర్వలేక బిఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందన్నారు.ఈ విలేకర్ల సమావేశంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధే ప్రధాన ఎజెండా

**- నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అభివృద్ధే ప్రధాన ఎజెండా అని నియోజక వర్గ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చందర్ పాల్గొన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్‌లో 25లక్షల రూపాయల పట్టణ ప్రగతి నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సిఎస్ఐ చర్చిలో పరదేశీ అంతిమయాత్ర వాహనాన్ని, పాత మున్సిపల్ ఆఫీస్ మజీద్ ఆవరణలో ఆకరి సఫర్ అంతిమయాత్ర వాహనాన్ని ఎమ్మెల్యే చందర్ ప్రారంభించారు. రామగుండం నియోజక వర్గానికి చెందిన 63 మందికి మంజూరైన 50.65లక్షల రూపాయల విలువజేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. అదేవిధంగా గంగాధర్ అనే వ్యక్తికి మంజూరైన 1.25లక్షల రూపాయల విలువజేసే ఎల్‌ఓసిని తన నివాసంలో ఎమ్మెల్యే చందర్ అందించారు. గోదావరిఖని ద్వారకా నగర్‌కు చెందిన నసీమా అనే నిరుపేద యువతీ వివాహానికి విజయమ్మ ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే చందర్ 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ కో కన్వీనర్‌గా ఇరుగురాళ్ల శ్రావణ్, కార్పొరేషన్ కో కన్వీనర్‌గా కొలుగూరి సాయి కుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులను అందించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, జడ్పిటిసి ఆముల నారాయణ, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

**- టిఎస్‌యుటిఎఫ్ సబ్ కమిటీ కన్వీనర్ల నియామకం**

**- నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం చేస్తాం**



**సిరిసిల్ల, ప్రభాతవార్త:** శుక్రవారం కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. జాతీయ పెన్షన్ పథకాన్ని అంగీకరించి అమలు జరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు బయటకు వచ్చే స్వేచ్ఛ లేదని కేంద్ర ప్రభుత్వం వ్యాఖ్యాని చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్‌యుటిఎఫ్) తీవ్రంగా ఖండించింది. ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి కార్పోరేట్ వ్యాపారుల షేర్ మార్కెట్ వ్యాపారంలో ఫైనాన్స్ క్యాపిటల్‌గా పబ్లిక్ మనీని వినియోగించుకోవడానికే చందాతో కూడిన పించన్ పథకాన్ని అమలు చేస్తున్నారని, వారి ప్రయోజనాలు కాపాడటానికే కేంద్రం బాధ్యతారాహిత్యంగా మాట్లాడు తున్నారని టిఎస్‌టియుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ విమర్శించారు. 2004లో బిజెపి ప్రభుత్వం జాతీయ పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టగా తదనంతరం అధికారంలోకి వచ్చిన యుపిఎ ప్రభుత్వం దొడ్డిదారిన రాష్ట్రాల్లో అమలు జరిపించిందని గుర్తు చేశారు. కుటుంబాల సామాజిక భద్రత పట్ల ఆందోళన చెందుతున్న సిపిఎస్ ఉద్యోగులు, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు దేశవ్యాప్తంగా సిపిఎస్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న క్రమంలో పాలక పక్షాలు రాజకీయ అస్థిత్వం కోసం ఉద్యోగుల డిమాండ్‌కు తలొంచక తప్పటం లేదన్నారు. కనీసం పాత పెన్షన్ విధానంలోకి మారడానికి రాష్ట్రాలకు స్వేచ్ఛనిచ్చే విధంగా పిఎఫ్ఆర్డీఎ చట్టాన్ని సవరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బలవంతంగా రుద్దుతున్న నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా(ఎస్‌టిఎఫ్ఐ) స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్నాం అన్నారు. జాతీయ విద్యావిధానం, జాతీయ ఫించన్ పథకం రద్దు కోరుతూ ఎస్టీఎఫ్ఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణలో రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం టిఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వివిధ సబ్ కమిటీ కన్వీనర్లను నియమించారు. సోషల్ మీడియా కన్వీనర్‌గా శివరాత్రి సంతోష్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్‌గా ఎలగొండ రవి, క్రీడా కమిటీ కన్వీనర్‌గా చామంతుల ఆంజనేయులు, అకాడమిక్ విభాగ కన్వీనర్‌గా కోటగిరి లక్ష్మణ్, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ మాసపత్రిక కన్వీనర్‌గా ఆడెపు శివకుమార్, స్టడీ సర్కిల్ కన్వీనర్‌గా గుగులోతు తిరుపతి జాదవ్‌లను నియమించారు. జిల్లా కార్యదర్శిగా కోత్వాల్ ప్రవీణ్‌ను నియమించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు అంబటి రమేష్, జిల్లా కోశాధికారి పర్కాల రవీందర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వంగ మల్లేశం, జిల్లా కార్యదర్శులు ఆడెపు శివకుమార్, పాముల స్వామి, తిరుపతి జాదవ్, పొలాస మల్లేశంలు పాల్గొన్నారు.

# ఫైనాన్స్ అధికారులతో సింగరేణి డైరెక్టర్ సమీక్ష

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి రామగుండం, బెల్లంపల్లి రీజియన్ల, భూపాలపల్లి, శ్రీరాంపూర్, మందమర్రి, గోలేటి ఏరియా, ఎన్టీపీసీ ఫైనాన్స్ ఉన్నతాధికారులతో డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పిఅండ్‌పి ఎన్.బలరాం గోదావరిఖనిలోని ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో గల సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమీక్షలో ఆర్థిక గణాంకాలపై చర్చించారు. సింగరేణి సంస్థలో ఈ ఆర్థిక సంవత్సరం 2022-23 గణాంకాలు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. దీనికి సంబంధించి ఫైనాన్స్ అండ్ అకౌంట్‌లో ఉన్న ఇబ్బందులు అడిగి తెలుసుకొని వాటికి తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఫైనాన్స్ జిఎం కార్పొరేట్ ఎం.సుబ్బారావు, ఆర్జీ 1 ఏరియా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఎజిఎం రామక్రిష్ణ, ఆర్జీ 3 ఎజిఎం శ్రీనివాసులు, మందమర్రి ఎజిఎం ఎన్.చక్రవర్తి, శ్రీరాంపూర్ ఎజిఎం మురళీధర్, అకౌంట్స్, ఫైనాన్స్ అధికారులున్నారు.

